ప్రజాభూమి
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



'గేమ్ ఛేంజర్' అదిరింది
...సినిమాలో

తెలంగాణ ఎడిటర్: విప్పల చంద్రశేఖర్ | ఆదివారం 10-11-2024 | పేజీలు: 8 | వెల : అమూల్యం

# ప్రధాని అబద్ధాలు చెప్పడం మానుకోవాలి

## తెలంగాణపై ఆరోపణలు సరికాదు : సీఎం రేవంత్ రెడ్డి

- కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం కోసం ముంబయి వెళ్లిన రేవంత్‌రెడ్డి
- తెలంగాణలో రైతులకు రూ.2 లక్షల రుణాలు మాఫీ చేశాం
- 22 లక్షల మందికి రూ.17,829 కోట్లు రుణమాఫీ చేశాం
- వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధం



**ప్రజాభూమి ప్రతినిధి, ముంబయి :**

మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం కోసం రేవంత్‌రెడ్డి ముంబయి వెళ్లారు. అక్కడి పీసీసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని మోదీ అన్నారు. తెలంగాణలో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల రుణాలు మాఫీ చేశాం. 22 లక్షల మంది రైతులకు రూ.17,829 కోట్లు రుణమాఫీ చేశాం. ఇందుకు సంబంధించి వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధమని స్పష్టం చేసారు. తెలంగాణలో 10 నెలల్లోనే 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. మహారాష్ట్ర భాజపా నేతలు తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రధాని కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్ధాలు చెబుతున్నారు. ఆయన అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే మేం నిజాలు చెబుతూనే ఉంటాం. (మిగతా 2వ పేజీలో)



# ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైంది

## వచ్చే ఎన్నికల్లో విజయం మనదే

- సమాజాన్ని నిలబెట్టి నిర్మాణం చేయాలని, అంతేతప్ప కూలగొడతామంటూ పిచ్చిగా మాట్లాడొద్దని
- అధికారం ఇచ్చింది కూల్చడానికి కాదు.. నిర్మించడానికి
- మాకు మాటలు రావనుకుంటున్నారా..

### పాలకుర్తి నియోజకవర్గ నేతలతో ఎర్రవెల్లిలో కేసీఆర్ భేటీ

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

తెలంగాణ ప్రజలు ఏం కోల్పోయారో అర్థమైందని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ అధినేత కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 శాతం విజయం మనదే అని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ నేతలతో సిద్దిపేట జిల్లా ఎర్రవెల్లిలోని తన నివాసంలో కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అంటే అందర్నీ కాపాడాలని అన్నారు. సమాజాన్ని నిలబెట్టి నిర్మాణం చేయాలని, (మిగతా 2వ పేజీలో)



# మూసీ కాలుష్యానికి కారణం కాంగ్రెస్ చేసిన పాపమే

### మాజీ మంత్రి హరీశ్‌రావు

**ప్రజాభూమి ప్రతినిధి, మెదక్:**

మూసీ కాలుష్యానికి కారణం కాంగ్రెస్ చేసిన పాపమేనని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మూసీ నదిపై పాదయాత్ర కాదు.. పాపయాత్ర చేస్తున్నారని చెప్పారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. (మిగతా 2వ పేజీలో)



# నువ్వు గొప్ప నటివి

సాయిపల్లవి పై మరోసారి ప్రశంసల వర్షం కురిపించారు నటి జ్యోతిక . ఆమె యాక్టింగ్ స్కిల్స్‌ను కొనియాడారు. 'అమరన్' వీక్షించి సాయిపల్లవి పై నటి జ్యోతిక ఇటీవల ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి ఆమెను పొగడ్తలతో ముంచెత్తారు. ఆ చిత్రంలో ఆమె యాక్టింగ్‌ను మెచ్చుకున్నారు. దీనికి సంబంధించిన ఓ పోస్ట్ నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. 7

# ఆ రాష్ట్రాలన్నీ కాంగ్రెస్ ఏటీఎంలు..

### ప్రధాని నరేంద్ర మోదీ



**ప్రజాభూమి ప్రతినిధి, ముంబయి :**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ అక్కడి ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ప్రతిపక్షాలపై తీవ్ర ఆరోపణలు చేశారు. మరికొన్ని రోజుల్లో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అకోలాలో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొని ప్రతి పక్షాలపై తీవ్ర విమర్శలు చేశారు. మహావికాస్ అఘాడీ అంటేనే అవినీతి అంటూ ఆరోపించారు. ఈ రోజు ఎంతో ప్రత్యేకమని, నవంబరు 9కి చరిత్రలో అత్యంత ప్రాధాన్యం ఉందని, 2019లో సరిగ్గా ఇదేరోజు సుప్రీంకోర్టు రామమందిరంపై తీర్పునిచ్చిందన్నారు. ఆ తీర్పు తర్వాత ప్రతి మతంలోని ప్రజలు గొప్ప సున్నితత్వాన్ని ప్రదర్శించారని ప్రశంసించారు. దేశానికే తొలి ప్రాధాన్యం అనే భావన భారత్‌కు ఉన్న గొప్ప బలమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ ఏర్పాటైతే ఆ రాష్ట్రాన్ని తమకు ఏటీఎంగా మార్చుకుంటుందని ఆరోపించారు. మహావికాస్ అఘాడీ అంటే అవినీతి, (మిగతా 2వ పేజీలో)



# దళితబంధు అడిగితే దాడి చేస్తారా?

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టును ఖండించిన కేటీఆర్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

దళితులకు దళితబంధు ఆర్థిక సాయం అడిగితే బీఆర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడి చేస్తా రా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడి చేయడమేనా ఇందిరమ్మ రాజ్యమంటే అని (మిగతా 5వ పేజీలో)

# మహారాష్ట్రలో రేవంత్ చెప్పేవన్నీ అబద్ధాలే

## 6 గ్యారంటీల అమలుపై పాదయాత్ర చేసే దమ్ముందా?

- నక్సలైట్ల భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్‌లో చోటు కల్పిస్తారా?
- కాంగ్రెసోళ్లను కూడా నక్సలైట్లు దారుణంగ చంపిన విషయం మర్చిపోయారా?
- సభ్యసమాజానికి ఏ సంకేతాలు పంపుతున్నట్లు?
- తక్షణమే విద్యా కమిషన్‌ను రద్దు చేయాలి
- ప్రజాస్వామ్యవాదులారా కమిషన్ రద్దు కోసం రోడ్డెక్కండి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్
- కార్యకర్తలతో 'జితేందర్ రెడ్డి' సినిమాను వీక్షించిన కేంద్ర మంత్రి
- సినిమా యూనిట్ ను అభినందించిన బండి సంజయ్

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నా మంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహా రాష్ట్రకు పోయి పచ్చి అబద్ధాలు వల్లిస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ప్రజలకిచ్చిన హామీల అమలు, రుణమాఫీ, 6 గ్యారంటీలపై తెలంగాణలో ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు. నక్సలైట్ల భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్‌లో చోటు కల్పించి సభ్యసమాజానికి ఏ సంకేతాలు పంపుతున్నారని నిలదీశారు. ఆనాడు నక్సలైట్లను కాంగ్రెస్ నాయకులను కూడా దారుణంగా చంపిన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు. శనివారం కరీంనగర్ లోని మమతా థియేటర్‌లో బీజేపీ కార్యకర్తలు, (మిగతా 2వ పేజీలో)



ప్రజాభూమి

# కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి






## క్షేత్రస్థాయిలో కలెక్టర్లు నిరంతర పర్యవేక్షణ చేయాలి

## తెలంగాణ సర్వే ప్రక్రియను దేశం గమనిస్తోంది

## వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్లకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆదేశాలు

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**

జిల్లాలో హౌస్ లిస్టింగ్ పూర్తి చేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభ మవుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు ఎన్యూమరేటర్లతో సర్వే ప్రక్రియను పకడ్బందీగా నమోదుచేసే విధంగా తగుచర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభమవు తున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయ ని వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు జిల్లా కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థా యిలో సందర్శించి సర్వేను పరిశీలించాలన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తా యని, తక్షణమే నివృత్తి చేయ డానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లుకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూ మరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమ మని, ప్రజల సమగ్ర సమాచారం సేక రణవల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడు తుందని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్న కలెక్టర్లను, ఎన్యూమరేటర్లను, ప్రణాళి కాశాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినం దించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సర్వే మన దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్ర మమని, సిబ్బంది నిబద్ధత, అంకి తభావంతో సర్వేవిజయవంతం చేయాలని కోరారు.

యావత్తు దేశం తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తున్నదని, నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు. రాష్ట్రంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తిచేయ డానికి ఈ సర్వే ఉపయోగపడు తుందని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తితే జిల్లా కలెక్టర్లు, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చి న సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో సర్వే గురించి తెలిపే హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియను పరిశీలిస్తూ సిబ్బందికి తగు,సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు.

## షెడ్యూల్ ప్రకారం సర్వే పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

షెడ్యూల్ ప్రకారం నిర్దిష్ట వ్యవధిలోగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సర్వే పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎంతో వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం సర్వేపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే కోసం జారీ చేసిన బుక్ లెట్‌లోనీ అంశాలలో ప్రకారం ఎలాంటి అను మానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండిఖచ్చిత మైనసమాచారం సేకరించాలని, ఫారంలో వివరాలు నమోదు చేయాలని సూచిం చారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో, నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే గురించి గ్రామాలు, పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మొద్దని పేర్కొన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్న ఎంపిడిఓ, తహశీల్దార్ల దృష్టికి తేవాలని తెలిపారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పేయి, డిఆర్డిఓ శ్రీధర్, ముఖ్య ప్రణాళిక అధికారి కొమురయ్య, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీఅధికారి రవీందర్, జిల్లాయూత్ కోఆర్డినేటర్ రాంబాబు పాల్గొన్నారు.

# ప్రధాని అబద్ధాలు చెప్పడం మానుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)



మహారాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు వచ్చా. ఇక్కడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయి. నల్ల చట్టాలు తెచ్చి అదానీ,అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారు. సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టాం. దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడికి రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు గుజరాత్‌కు వెళ్లాయి. ఇక్కడి ప్రజలను మోసం చేసిన భాజపాను ఎన్నికల్లో ఓడించాలి" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.




# ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైంది

(మొదటి పేజీ తరువాయి)

అంతేతప్ప కూలగొడతామంటూ పిచ్చిగా మాట్లాడొద్దని సూచించారు. అధికారం ఇచ్చింది కూల్చడానికి కాదు.. నిర్మించడానికి అని తెలిపారు. మాకు మాటలు రావనుకుంటున్నారా.. ఇవాళ మొదలపెడితే రేపటి వరకు మాట్లాడతానని తెలిపారు. రౌడీ పంచాయితీలు చేయడం తమకు కూడా తెలుసని చెప్పారు. ప్రజలను కాపాడాల్సింది పోయి.. భయపెడతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మీకు బాధ్యతను అప్పగించారు.. బాధ్యతాయుతంగా సేవ చేయాలని సూచించారు. అరెస్టులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు భయపడవద్దని.. మళ్లీ మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని తెలిపారు. వచ్చే ఎన్ని కల్లో 100 శాతం మనదే విజయమని ధీమా వ్యక్తం చేశారు.కొత్త ప్రభుత్వం వచ్చి 11 నెలలు గడిచిపోయిందని తెలి పారు. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని అన్నారు.

# మహారాష్ట్రలో రేవంత్ చెప్పేవన్నీ అబద్దాలే


(మొదటి పేజీ తరువాయి)

ఏబీవీపీ నాయకులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ 'జితేందర్ రెడ్డి' సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా తనను కలిసిన సినిమా హీరో రాకేశ్ వర్రె, దర్శక, నిర్మాతలు, సినిమా యూనిట్ సభ్యులను అభినందించారు. అనంత రం వారితో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. టైగర్ జితేందర్ రెడ్డి మూవీని చూసే అవకాశం కలిగింది. నేను చిన్నప్పుడు చదువుకునే సమయంలో దేశం కోసం బలి దానాలు చేసిన ఏబీవీపీ విద్యార్థుల చరిత్రను తెలుసుకున్న. వాళ్ల త్యాగాలు వృధా కాకుండా దేశం కోసం పనిచేయాలని నేను కూడా ఏబీవీపీలో పని చేసి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఆనాడు ఒక్క కార్యకర్త బలిదానమైతే, వందల మంది కార్యకర్తలు పుట్టుకొచ్చారని, జితేందర్ రెడ్డి బలిదానంతో వేలాది మంది పుట్టుకొచ్చార న్నారు. నక్సలైట్లు చంపుతారని తెలిసినా ఏనాడూ ఏ కార్యకర్త భయపడలేదు. నమ్మిన సిద్ధాంతం, ధర్మం కోసం పోరాడిన చరిత్ర ఏబీవీపీదేనని అన్నారు. దేశంలో ఏ నాయకులు జాతీయ జెండా కోసం బలిదానం కాలేదని, జాతీయ జెండా కోసం బలిదానమైన వ్యక్తులు మిలటరీ సైనికులు, ఏబీవీపీ కార్యకర్తలు మాత్రమేనని అన్నారు. జితేందర్ రెడ్డి బాడీలో బుల్లెట్లు దిగిన తరువాత 'భారత్మాతా కీ జై' నినాదించారన్నారు. అంత గొప్ప వ్యక్తి చరిత్రను సినిమాగా నిర్మించడం గొప్ప విషయం. జితేందర్ రెడ్డి డెడ్ బాడీనిపోస్ట్ మార్టం చేస్తే రక్తం కంటే బుల్లెట్లే ఎక్కువ బయటపడ్డాయని ఆనాడు డాక్టర్లు చెప్పారంటే... అర్థం చేసుకోండి. ఆనాడు జితేందర్ రెడ్డి, సామ జగన్ మోహన్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, జయానంద్ మాదిరిగా వేలాది మంది కార్యకర్తలు ప్రాణత్యాగం చేశారు. రవీందర్ రెడ్డి చొరవ, మంచి ఆలోచన వల్ల ఇయాళ జితేందర్ రెడ్డి చరిత్రను కళ్లకు కట్టినట్లు చూపడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కార్యకర్తలకు, ప్రజలకు స్ఫూర్తినిచ్చే సినిమాను ప్రతి ఒక్కరూ జితేందర్ రెడ్డి మాదిరిగా దేశం కోసం, ధర్మం కోసం పోరాడేందుకు సిద్ధం కావాలన్నారు. జితేందర్ రెడ్డి స్ఫూర్తితోనే మాలాంటి ఎందరో కార్యకర్తలుగా మారి పోరాటాలు చేస్తున్నారన్నారు.. సినిమాలో నటించిన ప్రతి ఒక్కరికీ, టెక్నీషియన్లకు జాతీయ వాదులందరి తరపున కృతజతలు తెలియజేస్తున్నానన్నారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం ఇయాళ మావోయిస్టు భావజాలమున్న వాళ్ల కు విద్యా కమిషన్లో చోటు కల్పించడం సిగ్గుచేటన్నారు. మరి రేవంత్ రెడ్డి సర్కార్ ఏ సంకేతాలు పంపుతోంది? నక్సలైట్ల చేతిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా బలైపోయారు. విద్యా కమిషన్ లో నక్సలైట్ భావజాలమున్న వాళ్లను విద్యా కమిషన్ లోచోటు కల్పించడం ద్వారా వారి త్యాగాలను కూడా వృధా చేశారు. ఇది ఏ మాత్రం మంచి పద్ధతి కాదన్నారు. జాతీయ వాదులు, ప్రజాస్వామ్యాన్ని కోరుకునే వాళ్లంతా నూతన విద్యా కమిషన్ ను రద్దు చేయాలని కోరుతున్నా. రేవంత్ సర్కార్ తక్షణమే కమిషన్ ను రద్దు చేసి కొత్త వారికి ఛైర్మన్, సభ్యులుగా అవకాశం కల్పించాలని కోరు తున్నానన్నారు. అబద్దాలంటేనే కాంగ్రెస్ పార్టీ, మోసాలు, అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి. మహారాష్ట్రకు పోయి అబద్దాలు చెప్పడం కాదా అన్నారు. తెలంగాణలో తిరిగి ఆవిషయాలు చెప్పే దమ్ముందా? కాంగ్రెస్ పార్టీ నిజంగా 6 గ్యారంటీలను అమలు చేసి ఉంటే.. కోట్లు ఖర్చు పెట్టి మహారాష్ట్రలో ఇచ్చిన యాడ్స్‌లో ఆ విషయం ఎందుకు ప్రస్తావించలే దన్నారు. ప్రతి ఒక్కరికీ రుణమాఫీ అమలు చేశామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇంకా 20 లక్షల మంది రైతులకు నయాపైసా రుణమాఫీ కాలేదని చెప్పడంలేదన్నారు.



మహిళలకు తులం బంగారం ,స్కూటీ, నెలనెలా రూ.2500లు, నిరుద్యో గులుకు రూ.2 లక్షల మాఫీ, విద్యార్థులకు రూ 5 లక్షల భరోసా కార్డు, వృద్దులకు నెలనెలా రూ.4 వేల ఫించన్, పేదలందరికీ ఇండ్లు ఇచ్చారా? ఇవేమీ అమలు చేయకుండా మహారాష్ట్రకు పోయి పచ్చి అబద్దాలు చెప్పడం సిగ్గు చేటుగాపేర్కొన్నారు.. మేం కూడా మహారాష్ట్రలో తెలంగాణలోని కాంగ్రెస్ సర్కా ర్భండారాన్ని బయటపెడతాం అన్నారు.

# నన్ను హత్యచేసే కుట్ర చేస్తున్నరు





## ప్రాణం పోయే వరకు దళితబిడ్డల కోసం పోరాడుతా...

### హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి, హుజురాబాద్ :**

నన్ను రేవంత్‌రెడ్డి సర్కార్ హత్యచేసే కుట్ర చేస్తోందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. అయినా హుజురాబాద్ నియోజకవర్గంలోని దళితబిడ్డలకు రెండో విడుత దళితబంధు నిధులు విడుదల చేసే వరకు పోరాడుతూనే ఉంటానని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్ర హం వద్ద దళిత బంధు రెండో విడుత నిధుల కోసం దళితబంధు లబ్దిదారులతో కలిసి పాడి కౌశిక్ రెడ్డి నిరసనకు దిగారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స్టేషన్ నుండి వేరే చోటికి పోలీసులు తరలించే ప్రయత్నం చేసారు ఈ క్రమంలో వాహనంలోనుంచి కౌశిక్ రెడ్డి నన్ను రేవంత్ రెడ్డి సాక్షిగా హత్యచేసే ప్రయత్నం చేస్తున్నారని తీవ్ర ఆరోపలు చేసారు. పోలీసు వాహనాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు, దర్నాలో పాల్గొన్న దళితులు అండుకోవడంతో పోలీసులు వదిలి పెట్టారు. దీంతో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చేరిన కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇవాళ నా చేయి విరగ్గొట్టినా పర్వాలేదు.. నన్ను చంపినా పర్వాలేదు.. కానీ దళిత బిడ్డలకు మాత్రం దళితబంధు ఇవ్వకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణలోని దళిత బిడ్డలకు కేసీఆర్ దళితబంధు ఇస్తే.. ఈ రేవంత్ రెడ్డి రూ. 12 లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేశాడు. నీవు ఇచ్చిన హామీని అమలు చేయమని అడిగితే ఈ విధంగా దాడులు చేయిస్తావా..? లాఠీఛార్జ్ చేయిస్తావా..? అని రేవంత్ రెడ్డిపై కౌశిక్ రెడ్డి నిప్పులు చెరిగారు. నన్ను హత్య చేసేందుకు కుట్ర చేశారు. పోలీసుల కుట్రలను నా దళిత సోదరులు అడ్డుకున్నారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని దళిత సోదరులు పోలీసులతో కొట్లాడిన తర్వాత నన్ను హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. దళిత సోదరులే ఇవాళ నా ప్రాణాలను కాపాడారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.



## మూసీ కాలుష్యానికి కారణం కాంగ్రెస్ చేసిన పాపమే

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలు గాలికి వదిలి మంత్రులు, సీఎం గాల్లో తిరుగుతున్నారని విమ ర్శించారు. మూసీ నది సమస్యలపై పాదయాత్రకు తాను సిద్ధమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నిస్తున్న కేటీఆర్‌పై కేసులు పెట్టేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా బలంతోనే కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కొంటామన్నారు. కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలు అప్రజాస్వామికమని చెప్పారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలను మోసం చేసి ంది కాంగ్రెస్ అని మండిపడ్డారు. యాదాద్రిని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం నిధులు కేటాయించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# దళితబంధు అడిగితే దాడి చేస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు పోలీసులు పని చేస్తున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చాక పోలీసులకు తప్పకుండా వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి కక్ష పెంచుకు న్నారన్నారు. అరికెపూడి గాంధీతో కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం చేశారని ఆరో పించారు. ప్రజల కోసం పోరాడుతున్న కౌశిక్ రెడ్డిపై సీఎం దాడి చేయించారని, దాడులకు పాల్పడే ఇంత పిరికి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్ సైని కులు ఎవరూ భయపడరని స్పష్టం చేశారు. కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.



# ఆ రాష్ట్రాలన్నీ కాంగ్రెస్ ఏటీఎంలు..

(మొదటి పేజీ తరువాయి)

కుంభకోణాలకు నెలవని విమర్శించారు. కర్ణాటకలో మద్య ం విక్రయదారుల నుంచి రూ. 700 కోట్లు కొల్లగొట్టారని, ఎన్నికల్లో గెలిస్తే ఇంకెంత దోచుకుంటారో ఊహించండి అంటూ ప్రధాని మోదీ తీవ్ర ఆరోపణలు చేశారు. హరియా ణా ప్రజలు కాంగ్రెస్ కుట్రను భగ్నం చేశారన్నారు. కాంగ్రెస్ దేశాన్ని బలహీనం చేయడానికి ప్రయత్ని స్తోందని ఆరోపిం చారు. వివిధ కులాల మధ్య చిచ్చుపెట్టి సమాజాన్ని విడదీసే ందుకు ప్రయత్నిస్తోందని, మనమంతా ఐక్యంగా ఉండి వారి కుట్రను భగ్నం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీల హక్కుల ను కాంగ్రెస్ పార్టీ హరిస్తోందని ఆరోపించారు.



ప్రజాభూమి

# రెడ్డి సంక్షేమానికి సంఘటితమవుధాం

- పేద రెడ్లను ఆదుకుందాం
- ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు

**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం**

రెడ్డి సంక్షేమానికి సంఘటితంగా ముందుకు సాగుదామని పలువురు వక్తలు పిలుపునిచ్చారు గన్నేరువరం మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన రెడ్డి ఆత్మీయ సమ్మేళనం లో పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు రెడ్డి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ మండల జిల్లా స్థాయిలో ఆర్థికంగా వెనుకబడ్డ వారిని గుర్తించి వారికి సహాయ సహకారాలు అందించాలన్నారు పేద రెడ్డిల కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటాలు కొనసాగిస్తున్నామని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం నడుస్తున్న కులగణనకు సహకరించి అందరివి పేర్లు రాయించుకోవాలని రెడ్డి బంధువులను కోరారు రెడ్డిలలో కూడా తినడానికి రెండు పూటలా తిండి లేని కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో చదివించలేక ఉద్యోగాల్లో అవకాశాలు రాక చదువులకు చాలా కుటుంబాలు దూరంగా ఉండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ చదువుకునే వారిని ఆదుకునే విధంగా రెడ్డి ఐక్యవేదిక కార్యకలాపాలు ఉండాలని అన్నారు పేదల కోసం సేవ చేసిన నాడే రెడ్డి ఐక్యవేదిక లక్ష్యాలు నెరవేరుతాయని అన్నారు ఈడబ్ల్యూఎస్ అనేది కేవలం రెడ్డిలకే కాకుండా మరో ఏడెనిమిది కులాలకు న్యాయం చేకూర్చేందుకు పెట్టిందని కేవలం రెడ్డిలనే టార్గెట్ చేయడం సమంజసం కాదని బండ గోపాల్ రెడ్డి అన్నారు ఎవరైనా అధికారులు సర్టిఫికెట్ల జారి విషయంలో ఇబ్బందులు సృష్టిస్తే సంఘం దృష్టికి తేవాలని బండ గోపాల్ రెడ్డి కోరారు ఐక్యవేదిక



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించి రెడ్డిల భవిష్యత్తు కోసం విద్యార్థుల రైతుల భద్రత కోసం ఆదుకుంటామని వెంటనే ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రెడ్డి కార్పొరేషన్ కు నిధులు వెంటనే కేటాయించాలని ఆయన కోరారు. రెడ్డి సంఘం సీనియర్ నాయకులు సామ బాల్రెడ్డి మాట్లాడుతూ ప్రమోషన్లలో రిజర్వేషన్ల పేరుతో రెడ్డి సామాజిక వర్గాన్ని అనగా తొక్కుతున్నారని ఆవేదన చెందారు. రెడ్డి ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు కాంతాల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గురుకులాలను పేద రెడ్డిలకు కేటాయించాలని విదేశీ విద్యా నిధిని పేద రెడ్డిలకు కూడా వర్తింపచేయాలని స్వాతంత్రం సిద్ధించినప్పటి నుండి కొనసాగుతున్న వివక్షను పారదోలాలని కోరారు. రెడ్డి సంఘం నాయకులు తీగల మోహన్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలో ఎక్కడ అన్యాయం జరిగినా సమస్య వచ్చిన ఎల్లవేళలా ముందుండి కొట్లాడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు . రెడ్డి



ఐక్యవేదిక మీడియా సెల్ జిల్లా కన్వీనర్ జాలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక తెలంగాణ తమిళనాడు తదితర రాష్ట్రాల్లో మూడు కోట్ల మందికి పైగా రెడ్లలో అత్యధిక శాతం కడుపేదరికంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారని అన్నారు ఇతర వర్గాల అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్న ప్రభుత్వాలు నిరుపేద రెడ్ల సంక్షేమం కోసం గత 70 సంవత్సరాల నుండి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు నిరుపేద రెడ్డిల కోసం రెడ్డి కార్పొరేషన్ కు నిధులు రైతునిది విద్య నిది పారిశ్రామిక నిధి ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని జాలి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. రెడ్డి ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి, పీచు చంద్రారెడ్డి, యూత్ విభాగం ఉపాధ్యక్షులు కర్ర అశోక్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కాంతాల సత్యనారాయణ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, చింతల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాబోయ్ కుక్కలు..

- గ్రామాల్లో కుక్కల స్వైరవిహారం..
- వీధి కుక్కల బెడదతో ప్రజల బెంబేలు..
- కోతులు,కుక్కల దాడులతో బయటికి వెళ్లాలంటే జంకుతున్న జనం..

**ప్రజాభూమి ప్రతినిధి చిగురుమామిడి:**

మండలంలోని పలు గ్రామాల్లో కుక్కలు ఓ పక్క అయితే కోతులు మరోపక్క బెంబేలెత్తిస్తున్నాయి.కుక్కలు, కోతుల పుణ్యమాని ప్రతినిత్యం ఒకరిద్దరు గామపడుతు ఆస్పత్రిలో చేరుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు.నెలల తరబడి సమస్య వెంటాడుతున్నప్పటికీ పట్టించుకొనే నాథుడే కరువయ్యారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారులతో పాటు వీధుల్లోను గుంపులు గుంపులుగా సంచరిస్తూ చిన్నారులు, వృద్ధులు అని తేడా లేకుండా దాడులు చేస్తున్నాయి.రేయింబవళ్లు రోడ్ల వెంట సంచరిస్తుండడంతో పనులపై బయటకు వెళ్లాలన్నా,తిరిగి నివాసాలకు చేరుకోవాలన్నా ప్రజలు భయాందోళనలతో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని పరుగులు తీస్తున్నారు.వాటి కాటుకు గురైన బాధితులు రోజుల తరబడి వైద్యశాలలకు పరుగులు తీసి జేబులు ఖాళీ చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది.పరుగులు తీసే శక్తి లేని చిన్నారులు, వృద్ధులు అధికంగా వాటి బారిన పడుతున్నారు.ఈ నేపథ్యంలో ఆటపాటల్లో మునిగిన చిన్నారులు ఎక్కడ కుక్కల బారిన పడతారోననే భయాందోళనలతో తల్లిదండ్రులు బెంబేలెత్తిపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి పల్లెల్లో కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాల్సిన అవసరం ఎంతైనాఉందంటున్నారు మండల ప్రజలు.గ్రామాల్లో చికెన్,మటన్ సెంటర్లు,హొటల్ సంఖ్య పెరిగి పుష్కలంగా ఆహారం దొరుకుతుండడంతో వీధి కుక్కల సంఖ్య కూడా ఇటీవల విపరీతంగా పెరిగింది.దాదాపు గొర్రెల మందల్ల అవి గ్రామాల్లోని పలు వార్డులో తిరుగుతూ భయంకరంగా కనిపిస్తున్నాయి.అధికారులు చర్యలు తీసుకొని కుక్కలను,కోతులను చోటికి తరలించాలని ప్రజలు వేడుకుంటున్నారు.





# గన్నేరువరం మండల రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**>>>> అధ్యక్షుడిగా బేతేల్లి రాజేందర్ రెడ్డి నియామకం <<<<**

**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం**

గన్నేరువరం మండల రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షుడిగా బేతెల్లి రాజేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా నందికొండ స్వామి రెడ్డి గౌరవ అధ్యక్షులుగా కాంతాల కిషన్ రెడ్డి సహాయ కార్యదర్శులు గా అన్మాసుల తిరుపతిరెడ్డి కాంతాల సురేందర్ రెడ్డి మండల కోఆర్డినేటర్ గా బొమ్మాడి సంపత్ రెడ్డి అన్మాసుల శ్రీనివాస్ రెడ్డి జిల్లా సహాయ కార్యదర్శిగా నందికొండ సురేందర్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జిగా గడ్డం సుమిత్ రెడ్డి అడ్వైజర్ మెంబర్గా దేవసాని తిరుపతిరెడ్డి లను నియమించి నియామక పత్రాలు అందజేశారు.



# బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుని జన్మదిన వేడుకలు

## ఘనంగా కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజా భూమి ప్రతినిధి, తిమ్మాపూర్**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఎల్ ఎం డి,మహాత్మనగర్ భవన నిర్మాణ కార్మికుల సంఘం తరపున కేక్ కట్ చేసి తాపాలా లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం లో ప్రత్యేక అర్చన చేశారు అనంతరం ఎల్ ఎం డి కాలనీ లోని మానసిక వికలాంగుల పాఠశాలలో స్వీట్స్,పండ్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....





# ఘోర రోడ్డు ప్రమాదం..

## తల్లికూతురు మృతి...

**ప్రజా భూమి ప్రతినిధి, బెజ్జంకి**

మండలంలోని బెజ్జంకి ఎక్స్ రోడ్ గ్రామంలో హైదరాబాదు నుండి కరీంనగర్‌కు వెళ్తున్న మారుతి ఆల్టో కారు డివైడర్ ను ఢీకొని ప్రమాదానికి గురి అయ్యింది.కారులో ప్రయాణిస్తున్న తల్లి వేముల వరలక్ష్మి,కూతురు వేముల అదితి ప్రమాద సమయంలోనే మృతి చెందగా వేముల వరలక్ష్మి తమ్ముడు ఉదయ్ రామ్ కారు నడుపగ అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి.వెంటనే బాధితుడికి మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై ఏఎస్ఐ శంకర్రావు కేసు నమోదు చేశారు. సిద్దిపేట రూరల్ సీఐ శీను ఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేశారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డివి అర్థంలేని ఆరోపణలు



## చర్యలు తీసుకోవాలని బీఆర్ ఎస్ నేతల ఫిర్యాదు

**ప్రజాభూమి ప్రతినిధి,కాగజ్ నగర్**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు భగ్గుమన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్భలంతో , బీఆర్ ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పై, మాజీ మంత్రి కేటీఆర్ పై చేసిన అనుచిత వాక్యాలను నిరసిస్తూ వారి పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని కాగజ్ నగర్ పట్టణ పోలీస్ స్టేషన్ లో పోలీస్ లకు బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు.

ఈ కార్యక్రమం లో బీఆర్ ఎస్ పార్టీ నాయకులు నక్క మనోహర్, బీఆర్ ఎస్ కాగజ్ పట్టణ అధ్యక్షులు ముస్తఫిజ్ మున్సిపల్ కౌన్సిలర్ మిన్హాజ్, సిర్పూర్ కోర్డినేటర్ సలీం, పట్టణ ఉపాధ్యక్షులు తన్నీరు పోచం, శోభన్, అంజయ్య, చరణ్ దాస్, సత్యం, రాగులయ్య, సద్దాం, ఆరిఫ్, హబీబ్ ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన బెజ్జంకి క్రీడాకారులు

**ప్రజాభూమి ప్రతినిధి, బెజ్జంకి**

సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్ లోని మీని స్టేడియంలో జరుగుతున్న 68వ రాష్ట్ర స్థాయి పోటీల్లో బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన లింగాల సాయి చరణ్, లింగాల రఘునాథ్‌లు పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయి 14 సంవత్సరాల హ్యాండ్ బాల్ టోర్నమెంట్ లో వీరిని ఎంపిక చేసినట్లు సీనియర్ క్రీడాకారులు బోనగిరి అశోక్,లింగాల వెంకటేష్ లు తెలిపారు.వీరి ఎంపిక పట్ల గ్రామస్తులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోటీలో పాల్గొని బహుమతులు గెలిచి గ్రామానికి పేరు తీసుకురావాలని కోరారు.

# నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి, కొడిమ్యాల**

కొడిమ్యాల మండలం కోనాపూర్ గ్రామంలో శనివారం గామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులతో పాటు పెన్షన్ పంపిణీ చేపట్టారు ఈ సందర్భంగా 20 మందికి నిత్యవసర సరుకులు పదిమందికి రూ □1000 చొప్పున పెన్షన్ అందజేశారు ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం ప్రాజెక్టు డైరెక్టర్ జోగు పాల్ మండల కోఆర్డినేటర్ దీకొండ కళ్యాణ్ వర్మ ,కవిత, కార్తీక్ ,జోగు సుమలత, గంగాధర్, వంశీకృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా గోపాష్టమి పర్వదినం వేడుకలు..



## గోశాలల్లో ప్రత్యేక పూజలు

**ప్రజా భూమి ప్రతినిధి, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలంలోని శ్రీ గిరిజా, శ్రీ లక్ష్మినర్సింహా, శ్రీ విద్యానంద గోశాలతో పాటు దాదాపు పన్నెండు గోశాల్లో శనివారం గోపాష్టమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర గోరక్షా,బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, రాష్ట్ర గోరక్ష కార్యవర్గ సభ్యులు ఊటుకూరు రాధాకృష్ణ రెడ్డి, గోశాలల ప్రధాన అర్చకులు పురాణ మహేశ్వర శర్మ, రామ శంకర వర్మ, తీరునగరి వెంకటద్రిఆచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక గోపూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గోశాలల కమిటీ, అధ్యక్షులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, చల్ల మోహన్ రెడ్డి, అంజిరెడ్డి, లక్ష్మన్ రావు, నాలాల సందీప్ కుమార్ లతో పాటు పాలక వర్గం, గోరక్షా, బజరంగ్దళ్, విశ్వ హిందూపరిషత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతి మృతి బాధాకరం..

**33 శాతం మహిళా రిజర్వేషన్ కోసం పోరాడిన మహా నాయకురాలు**

**మహిళలను చైతన్య పరచడంలో ఆమె కీలక పాత్ర పోషించారు.**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు**

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**
బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతి మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు.

శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కొమిరెడ్డి జ్యోతి 1998వ సంవత్సరం మెట్ పల్లి నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించారని తెలిపారు. ఆమె ఏఐసీసీ సభ్యురాలుగా కూడా పనిచేశారని పేర్కొన్నారు. 33% మహిళా రిజర్వేషన్ కోసం గతంలోనే ఢిల్లీలో ధర్నా నిర్వహించారని గుర్తు చేశారు. ఈ విషయంలో మహిళలను చైతన్య పరచడంలో ఆమె కీలక పాత్ర పోషించారని కొనియాడారు. జ్యోతి 14 నెలల పాటు ఎమ్మెల్యే పదవిలో ఉండి మెట్ పల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల మన్ననలు పొందిన మహా నాయకురాలు అని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపించారని, మహిళల సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేశారని తెలిపారు. న్యాయవాద వృత్తిలో కొనసాగిన కొమిరెడ్డి జ్యోతి ఆ రంగంలోనూ మంచి పేరు సంపాదించారని గుర్తు చేశారు. కొమిరెడ్డి జ్యోతి ఆత్మ కు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి వెలిచాల రాజేందర్ రావు ప్రగాఢ సానుభూతి తెలిపారు.





### సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజ

## యువజన విభాగం ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాభూమి ప్రతినిధి, సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం యువజన విభాగం అధ్యక్షులుగా బుగ్గన్నగారి మల్లికార్జున్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా పట్లొళ్ళ ప్రశాంత్ పాటిల్, ప్రధాన కార్యదర్శిగా నవీన్ రామోజీలను ఏకగ్రీవ ఎన్నుకున్న సందర్భంగా జిల్లా ఎన్నికల కమిటీ సభ్యులైనటువంటి సిఎచ్ బస్వరాజు అడ్వకేట్, ఆడికే జగదీశ్వర్, శివ చంద్ర కుమార్ పాటిల్, పట్లోల్ల మల్లికార్జున్ పాటిల్, అవాంఛ సుధాకర్, సులుగాంటి సత్యవ్రత్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షులు ఇప్ప పల్లి నర్సిములు, ప్రధాన కార్యదర్శి కంక రాజేశ్వర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సమాజంలో యువకుల పాత్ర చాలా కీలకమని, వీరశైవ ధర్మం గురించి యువకుల్లో చైతన్యం తీసుకురావడానికి పెద్దల సహాయం తో తమవంతు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన యువజన విభాగం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రకటించారు.

## ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయాలి

**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం**



గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఉద్యమ కారులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఉద్యమంలో పనిచేసిన వారిని గత పాలకులు ఏనాడు పట్టించుకోలేదని గన్నేరువరం మండల ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు పీచు చంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు ఉద్యమంలో ఎన్నో త్యాగాలు చేశామని, ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలో పాల్గొని కష్ట, నష్టాలు అనుభవించామని, రాత్రనకా, పగలనకా ఉద్యమమే ఊపిరిగా పని చేశామని, ఉద్యమ పోరులో ముందువరుసలో నిలబడ్డామని, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నామని, రాష్ట్రం అవిర్భవించాక పాలకులు తమను ఏనాడు గుర్తించలేదని పీచు చంద్రారెడ్డి మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ఉద్యమ కారులను గుర్తించి న్యాయం చేయాలని చంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

## ఇంటింటి సర్వేలో మంత్రి పొన్నం

**ప్రజాభూమి ప్రతినిధి,పతినిధి, హైదరాబాద్:** : సర్వే లో భాగంగా శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ ఇంటికి వెళ్లినా ఎన్యుమారెటరలకు మంత్రిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.వారు అడిగిన ప్రశ్నలకు మంత్రి చెప్పిన సమాధానాలను ఎన్యుమారెటర్లు నమోదు చేసుకున్నారు.సర్వేలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ,జీహెచ్ఎంసీ అడిషనల్ కమీషనర్ స్నేహ శబరిష్ , డి సి ప్రశాంతి, ఆర్డీవో సికింద్రబాద్ సాయిరాం ,ఇతర అధికారులు ఉన్నారు.



## నవాబుపేట్ గ్రామ కార్యదర్శికి పలువురి పరామర్శ

**ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి:**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట్ గ్రామ కార్యదర్శి బడుగు సంపత్ కుమారుడు అనారోగ్యంతో మృతి చెందగా చిగురుమామిడి ఎంపీడీవో మధుసూదన్,ఎంపీవో రాజశేఖర్ రెడ్డి,సూపరిండెంట్ ఖాజా మొయినుద్దీన్,మండల నాయకులు బోయిని బాబు,బోయిని ప్రశాంత్ లు కార్యదర్శి స్వగ్రామమైన అక్కన్నపేట మండలంలోని మల్లంపల్లికి వెళ్లి ఆయనను పరామర్శించి.మృతికి గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.



## యథేచ్ఛగా గుట్కా అమ్మకాలు

**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం:**
గన్నేరువరం మండల వ్యాప్తంగా నిషేధిత గుట్కా వ్యాపారం యథేచ్ఛగా సాగుతున్నది. కిరాణా షాపుల్లో, పాన్ డబ్బాల్లో ఒక్కో ప్యాకిట్ 10 రూపాయలు నుంచి 20 రూపాయల వరకు విక్రయిస్తున్నారు.సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం వీటి విక్రయాలను నిషేధించినా వ్యాపారులు లెక్కచేయడం లేదు.గుట్కాకు అలవాటు పడిన వ్యక్తులు ఎన్ని డబ్బులు అయినా చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకున్న వ్యాపారులు రెండు, మూడింతలు లాభానికి విక్రయిస్తున్నారు. మండల పోలీసు అధికారులు దృష్టిలో పెట్టుకొని మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో కిరాణా షాపుల్లో, పాన్ డబ్బాల్లో తనిఖీలు చేసి ప్రభుత్వం నిషేధించిన గుట్కా ను కట్టడి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నా ఆస్తిపాస్తులు మీకెందుకు?

**ఇంటింటి సర్వే షురూ..తొలి రోజు సిబ్బందికి చుక్కెదురు**

**స్థిర, చర ఆస్తుల వివరాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్న జనం**

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్:**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేకు ప్రజల నుంచి ఆశించిన స్పందన లభించడం లేదు. సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల, విద్యా, ఉపాధి వంటి 75 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను సేకరించేందుకు ఎన్యుమరేటర్లు యత్నిస్తుండగా... సమగ్ర సమాచారం ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. ఇంటి యజమాని, కులం, వంటి సాధారణ వివరాలు ఇచ్చేందుకు పెద్దగా అభ్యంతరం చెప్పడం లేదు. కానీ ఇంటి యజమాని వా ర్షిక ఆదాయం, ఆదాయపు పన్ను చెల్లింపు, ధరణి పాసుబుక్ నంబర్, స్థిర, చర ఆస్తులు, బ్యాంకు ఖాతా, ఇంటి విస్తీర్ణం, ప్రస్తుతం ఉన్న గదులు, ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్ధి వంటి వివరాలు ఇచ్చేందుకు ససేమిరా అంగీకరించడం లేదు. యజమానికి నచ్చజెప్పి.. ఆయా వివరాలను సేకరించేందుకు యత్నించే ఎన్యుమరేటర్లకు వారి నుంచి ఎదురు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీంతో వారికి సరైన సమాధానం చెప్పలేక తలపట్టుకోవాల్సిన దుస్థితి. కొంత మందైతే ఏకంగా ఇంటి గేటు కూడా తెరవడం లేదంటే ఆశ్చర్యపోనసరం లేదు. ఇంట్లో ఉండి కూడా ఎవరూ? లేరని చెప్పి పంపుతుండటంతో ఏమీ చేయాలో అర్థం కాని పరిస్థితి. బాలాపూర్, జల్పల్లి, పహడిషరీఫ్, రాజేంద్రనగర్, కాటేదాన్ సహా ఓఆర్ఆర్కు అటు ఇటుగా వెలసిన గెటెడ్ కమ్యూనీటీలు, విల్లాలు, బహుళ అంతస్థుల భవనాల్లో నివసించే వర్గాల నుంచి ఈ సమస్య తలెత్తుతోంది.


**తొలి రోజే చుక్కెదురు**

సర్వేలో భాగంగా ఇప్పటికే సిబ్బంది ఇంటింటికి తిరిగి యజమానుల పేర్లు సేకరించి, ఆయా ఇళ్లకు స్టిక్కర్లు కూడా అంటించారు. జిల్లా వ్యాప్తంగా 6.57 లక్షల కుటుంబాలు ఉన్నట్లు అంచనా వేశారు. ఆ మేరకు సర్వే కోసం 5,344 మంది ఎన్యూమరేటర్లను ఎంపిక చేసి, శిక్షణ కూడా ఇచ్చారు. ఒక్కో ఎన్యుమరేటర్కు 150 నుంచి 175 కుటుంబాలను కేటాయించారు. ఆరు నుంచి 30 వరకు సర్వే నిర్వహించాలని ఆదేశించారు. గత మూడు రోజుల నుంచి సిబ్బంది ఆయా బ్లాకుల్లో పర్యటించారు. ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అతికించారు. శనివారం నుంచి కుటుంబ సభ్యులు, ఇతర వివరాలను సేకరించే పని మొదలు పెట్టారు. వివరాలు సేకరించేందుకు వెళ్లిన ఎన్యూమరేటర్లకు తొలి రోజే చుక్కెదురైంది. పిల్లలకు పాఠ్యాంశాలు చెప్పాల్సిన సమయంలో...ఇళ్లిళ్లు తిరుగాల్సిన కర్మేమిటనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి ముందుకు వెళ్లిన సమయంలో ఆయా ఇంటి యజమానుల నుంచి వస్తున్న వ్యతిరేకతను సిబ్బంది జీర్ణించుకోలేక పోతున్నారు. సర్వేపై ప్రభుత్వ ఆదేశాలు స్పష్టంగా ఉండటంతో సంస్థాగతంగా ఎదురవుతున్న సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కూడా ఉద్యోగులు వెనుకాడుతున్నారు.

# డోంట్‌వర్రీ... ఉందిలే డోర్ డెలివరీ

**ఆర్టీసీ 'ఇంటికే కార్గోసేవల'కు ఆదరణ.. 24 గంటలపాటు డోర్‌డెలివరీ సర్వీసులు.. త్వరలో ఇంటి వద్ద నుంచే పార్సిళ్ల సేకరణ**

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**
వందల కిలోమీటర్లు ప్రయాణం చేయవలసిన అవసరం లేదు.గంటలతరబడి కాలయాపనకు అవకాశం లేదు.పార్సిళ్లను బుక్ చేసిన వెంటనే ప్రయాణం ఆరంభం, వస్తువులను సురక్షితంగా గమ్యం చేర్చేవరకు అందుబాటులో సేవలు....పైగా ప్రతి క్షణం ట్రాకింగ్ చేసే సదుపాయం. ఆర్టీసీ కొత్తగా అందుబాటులోకి తెచ్చిన డోర్‌డెలివరీ సర్వీసులకు ఆదరణ లభిస్తోంది. రాపిడో, పోర్టర్ వంటి డెలివరీ సంస్థలకు ధీటుగా ఆర్టీసీ కార్గో సర్వీసులను వినియోగదారుల ఇంటికే చేరవేసేవిధంగా ఇటీవల డోర్‌డెలివరీని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.దీంతో ఇప్పటి వరకు ఆర్టీసీ కౌంటర్‌లు, బస్టాండ్‌లకే పరిమితమైన పార్సిళ్లు నేరుగా ఇంటికే చేరడంతో నగరవాసులకు ఊరట లభించింది.ఆర్టీసీ ఐదేళ్ల క్రితం సరుకు రవాణా రంగంలోకి ప్రవేశించింది. కార్గో బస్సులను అందుబాటులోకి తెచ్చింది. హైదరాబాద్ నుంచి జిల్లాలు, మండలాలు, గ్రామీణ ప్రాంతాల వరకు కూడా కార్గో బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. అదేసమయంలో వివిధ జిల్లాల నుంచి నగరానికి సైతం పెద్ద ఎత్తున వస్తురవాణా కొనసాగుతోంది.నిత్యావసర వస్తువుల నుంచి అత్యవసర మందుల వరకు రవాణా అవుతున్నాయి.కోవిడ్కాలంలో ఆర్టీసీ కార్గో సర్వీసులకు అనూహ్యమైన ఆదరణ లభించింది. ఒకటి,రెండు కిలోల వస్తువుల నుంచి క్వింటాళ్ల వరకు వస్తువులను వివిధ ప్రాంతాలకు చేరవేయడంలో ఆర్టీసీ కార్గో బస్సులు ముందు వరుసలో నిలిచాయి. ఈ క్రమంలోనే కొత్తగా 'డోర్‌డెలివరీ'ని ప్రవేశపెట్టింది. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పది రోజుల క్రితం డోర్‌డెలివరీ సేవలను లాంఛనంగా ప్రారంభించారు.



**రోజుకు 2000లకు పైగా పార్సిళ్లు....**

తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రతిరోజు నగరానికి 2000లకు పైగా పార్సిళ్లు సరఫరా అవుతున్నాయి.పచ్చళ్ల, పిండివంటలు, దుస్తులు, బియ్యం. నిత్యావసరవస్తువులు నగరానికి వస్తున్నాయి.ఇదే సమయంలో హైదరాబాద్ నుంచి ఎరువులు, ఆటోమొబైల్ వస్తువులు, కిరాణాసామాన్లు,గృహోపకరణాలు, మందులు జిల్లాలకు సరఫరా చేస్తున్నారు.తెలంగాణవ్యాప్తంగా రోజుకు 13000లకు పైగా పార్సిళ్లు రవాణా అవుతుండగా, నగరానికి రెండువేల పార్సిళ్లు వస్తున్నాయి.కానీ వీటిని తీసుకొనేందుకు వినియోగదారులు మహాత్మాగాంధీ, జూబ్లీ,దిల్‌సుఖ్‌నగర్,ఈసీఐఎల్,కోఠీ,తదిత ర బస్టాండ్‌లతో పాటు ఉప్పల్, ఎల్‌బీనగర్, మెహదీపట్నం వంటి 31 సమీప కౌంటర్‌లకు వెళ్లవలసి వచ్చేది. వినియోగదారులకు ఇది భారంగా మారింది.ఈ క్రమంలోనే వినియోగదారులకు మరింత చేరువయ్యేం దుకు డోర్‌డెలివరీని ప్రవేశపెట్టినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.వివిధ రకాల వస్తుసేవలను ఇంటివద్దనే అందజేసేందుకు నగరంలో ఇప్పటికే రకరకాల మొబైల్ ఆధారిత యాప్ సదుపాయాలు ఉన్నప్పటికీ దూరప్రాంతాల నుంచి నగరానికి చేరవేయడంలో ఆర్టీసీ ముందంజలో నిలిచింది.ఆర్టీసీ కార్గో మొబైల్ యాప్ ద్వారా కూడా పార్సిళ్లను ట్రాక్ చేయవచ్చు. జిల్లా కేంద్రాల నుంచి బయలుదేరినప్పటి నుంచి నగరరంలోని వినియోగదారుల ఇంటి వద్దకు 24 గంటల వ్యవధిలో చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ తక్కువ దూరం ఉన్న ప్రాంతాల నుంచి వచ్చే పార్సిళ్లను ఐదారు గంటల్లోనే అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**హోం డెలివరీ చార్జీలు...**

ప్రైవేట్ యాప్ ఆధారిత డోర్‌డెలివరీ చార్జీల కంటే ఆర్టీసీ చార్జీలు తక్కువగానే ఉన్నాయి. వినియోగదారుల పార్సిళ్లకు పూర్తి భద్రత, రక్షణ ఉంటుందని ఆర్టీసీ కార్గో విభాగం పర్యవేక్షణాధికారి శ్రీధర్ పేర్కొన్నారు.కార్గోసర్వీసులను వేగవంతంగా విస్తరించేందుకు తక్కువ చార్జీలతోనే సర్వీసులను అందజేస్తున్నట్లు చెప్పారు.ఈ మేరకు ఒక కిలో వరకు రూ.50 చొప్పున చార్జీ ఉంటుంది.ఆ తరువాత 5 కిలోల వరకు రూ.60 మాత్రమే ఉంటుంది.5నుంచి 10 కిలోల వరకు రూ.65 చొప్పున చార్జీలు ఉ ంటాయి. 10 నుంచి 20 కిలోల వరకు రూ.70 ఉంటుంది.20 నుంచి 30 కిలోల వరకు రూ.75 చార్జీ. 30 కిలోల తరువాత స్లాబ్‌ల ఆధారంగా చార్జీలు వసులు చేయనున్నట్లు చెప్పారు.డోర్‌డెలివరీ సర్వీసులను త్వరలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించనున్నారు.అలాగే ప్రస్తుతం ఇంటి వద్దకు వస్తువులను చేరవేస్తున్న తరహాలోనే కొద్ది రోజుల్లో ఇంటి నుంచే వస్తువులను సేకరించే (హోమ్ పికప్) సర్వీసులను సైతం ప్రవేశపెట్టనున్నారు.



## సమగ్ర కుల గణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి, శేరిలింగంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సమగ్ర కుల గణనకు ప్రజలందరూ సహకరించాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభమైన కుటుంబ సర్వేలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి గ్రామంలో మున్సిపల్ అధికారులతో కలిసి కుల గణన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు గంగాధర్ రెడ్డి నివాసానికి కులగణన స్టిక్కర్ అంటించి, వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల గణనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, సమగ్ర సర్వేకు సహకరించాలని సూచించారు. సర్వే విధానంపై అనుమానాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. సర్వేలో భాగంగా వివరాల కోసం ఇంటికి వచ్చే అధికారులకు పూర్తి వివరాలు అందజేయాలని తెలిపారు. సమగ్ర సర్వేతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసే అవకాశం ఏర్పడుతుందని, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు వీలు కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ప్రేమ్ కుమార్, టాక్స్ ఇనిస్పెక్టర్ మురళీ కృష్ణ, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్‌లో వాష్ అండ్ గో కార్ డీటైలింగ్ స్టూడియోను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ



**ప్రజాభూమి ప్రతినిధి, శేరిలింగంపల్లి:**

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందానగర్ డివిజన్ కెవిఎస్ఆర్ ఎన్ క్లేవ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వాష్ అండ్ గో కార్ డీటైలింగ్ స్టూడియోను శనివారం తెలంగాణ పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. నిజాయితీతో కూడిన వ్యాపారం అవసరమని అన్నారు. నేటి ప్రతి ఒక్కరు కారు కొనుగోలు చేస్తున్నారని, నగరంలో ఉంటున్న ప్రతి కుటుంబం కారును కలిగి ఉన్నారన్నారు. ఈ రంగంలో అపారమైన అవకాశాలు నేటి యువతకు లభిస్తున్నాయని తెలిపారు. కస్టమర్ల అభిరుచికి అనుగుణంగా వ్యాపారాన్ని కొనసాగించాలని, వాష్ అండ్ గో యాజమాన్యం మరింత ముందుకు సాగాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ ఏసిపి నర్సింహ రావు, సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి, వాష్ అండ్ గో నిర్వాహకులు సౌజన్య, నాయకులు అన్వర్ షరీఫ్, ధాత్రినాథ్ గౌడ్, కనికి రెడ్డి, ఖాజా, రామారావు, చంద్రశేఖర్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## గవర్నర్ వివరాలు నమోదు..

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శనివారం గవర్నర్ కుటుంబ సభ్యులను ప్లానింగ్ ఆర్థిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా నమోదు చేశారు. వీరితో పాటు జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ స్నేహ శబరిష్, జిల్లా కలెక్టర్ అనుదీప్, గవర్నర్ సెక్రటరీ, విద్యశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేష్ ఖైరతాబాద్ డిసి రజనీ కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మైటా దశాబ్ది వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు రవీందర్ యాదవ్

**ప్రజాభూమి ప్రతినిధి:** మలేషియా దేశ రాజధాని కౌలాలంపూర్‌లో శనివారం జరిగిన మైటా దశాబ్ది వేడుకల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌తో కలిసి రవీందర్ యాదవ్ ఈ వేడుకలకు హాజరయ్యారు. అత్యంత ఘనంగా నిర్వహించిన మైటా దశాబ్ది వేడుకల్లో పాల్గొనడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. మలేషియాలోని తెలంగాణ వాళ్లంతా ఒకటిగా ఉంటూ ముందుకు సాగడం ఆనందంగా ఉందన్నారు. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ మార్గదర్శకంలో మైటా ఏర్పాటు కావడం గొప్ప పరిణామం అన్నారు. పదేళ్లపాటు మైటాను ముందుకు తీసుకెళ్లిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. దేశాన్ని దాటి మలేషియా వచ్చిన ప్రతి తెలంగాణ బిడ్డకు మైటా సేవలు అందుతుండటం గొప్ప పరిణామం అన్నారు. గత ప్రభుత్వం లాగే మైటాకు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అండగా నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధిలో మలేషియాలోని తెలంగాణ వాళ్లు కూడా భాగస్వామ్యులు కావాలి అన్నారు. మలేషియాలో నివసిస్తున్న తెలంగాణ వాళ్లు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మలేషియా లాంటి అభివృద్ధిని హైదరాబాదులోనూ మున్సిపల్ శాఖ మంత్రిగా, ఐటీ శాఖ మంత్రిగా కేటీఆర్ చేసి చూపించారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచారన్నారు. మైటా మరింత ముందుకు సాగాలని రవీందర్ ఆకాంక్షించారు.



## ట్రంప్- బైడెన్ భేటీకి ముహూర్తం ఖరారు

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. అగ్రరాజ్యం తదుపరి అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు తీసుకోనున్నారు. ఇప్పటికే ట్రంప్‌నకు శుభాకాంక్షలు తెలిపిన ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ త్వరలో ఆయనతో భేటీ కానున్నారు. వచ్చే బుధవారం (ఈ నెల 13న) ఓవల్ ఆఫీస్‌లో ఇద్దరు నేతలు సమావేశమవుతారని శ్వేతసౌధం వర్గాలు వెల్లడించాయి. ఎన్నికల అనంతరం ఈ తరహా సమావేశం నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. అయితే, 2020 అధ్యక్ష ఎన్నికల్లో బైడెన్ చేతిలో ఓటమి అనంతరం ట్రంప్ ఇలాంటి సమావేశాన్ని ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. ట్రంప్‌నకు ప్రశాంతంగా అధికార మార్పిడి జరుగుతుందని జో బైడెన్ ఇప్పటికే హామీ ఇచ్చారు.

## డిజైన్ టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలకు మద్దతు

### మంత్రి శ్రీధర్ బాబు

### ద 8 మాట్రిక్స్ డిజైన్ కాన్‌క్లేవ్ పోస్టర్ ఆవిష్కరణ




**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:** డిజైన్ టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కరణలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందని, ఈ రంగంలో కొత్త అవకాశాల కల్పనకు చర్యలు తీసుకుంటుందని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు నవంబర్ 20వ తేదీన టీహబ్ లో జరగనున్న 'ద 8 మాట్రిక్స్ డిజైన్ కాన్‌క్లేవ్' పోస్టర్ ను శనివారం టీ హబ్ లో ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా నిర్వహించిన వర్క్ షాప్ లో దాదాపు 250మ ంది పాల్గొన్నారు. డిజైన్ విద్యార్థులు, ఇండస్ట్రీ నిపుణు లు, మెంటార్లు పాల్గొని ప్రజంటేషన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా ద 8 మాట్రిక్స్ డిజైన్ కాన్‌క్లేవ్ అధికార ప్రతినిధి రాజ్ సావంకర్ మాట్లాడుతూ అర్థవంతమైన చర్చలు, సహకారానికి ఈ సదస్సు ఒక ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని, అనుభవజ్ఞులైన పరిశ్రమ నిపుణుల నేతృత్వంలో ప్యానెల్ చర్చలను నిర్వహించేందుకు ఉత్సాహంగా ఉన్నామన్నారు. వివిధ రంగాల్లో సరికొత్త ఆవిష్కరణలతో కూడిన ప్రదర్శనలను రూపొందించడానికి, నెట్‌వర్కింగ్ అవకాశాలతో తోటివారితో అనుసంధానం కావడానికి ఇది అవకాశం కల్పిస్తుందని, సృజనాత్మక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, భవిష్యత్తు పురోభివృద్ధికి బాటలు వేసే ప్రత్యేక వేదిక కానుందని అన్నారు. ఫ్యాషన్, జ్యువెలరీ, ఇంటీరియర్స్, సస్టైయినబిలిటీ, గేమింగ్, ప్రొడక్ట్ డిజైన్, ఏఆర్/వీఆర్, హెల్త్ కేర్ తదితర రంగాలకు చెందిన నిపుణులను ఏకతాటిపైకి తీసుకురావడానికి ఎవోల్ స్కిల్స్, మార్స్ మీడియా సంయుక్తంగా 8 మ్యాట్రిక్స్ డిజైన్ కాన్‌క్లేవ్ నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు సదస్సు నిర్వాహకులు పాల్గొన్నారు.

## సేవే మార్గంగా శ్రీ కృష్ణా యూత్ అడుగు ముందుకు వేస్తుంది

### కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్



**ప్రజాభూమి ప్రతినిధి, శేరిలింగంపల్లి:** పేదలకు సేవ చేయడమే ధ్యేయంగా శ్రీకృష్ణ యుత్ అసోసియేషన్ అడుగులు ముందుకు వేస్తుందని శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో మేడ్చల్ లో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీ కృష్ణ యూత్ అడ్వైజర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వైభవ్ కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత వీల్ చైర్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని అన్నోజిగూడ గ్రామం పోచారం పంచాయితీ కేఎల్ మహేందర్ నగర్ వికలాంగుల కాలనీలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ తో కలిసి జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే తమ అంతిమ లక్ష్యంగా, శ్రీ కృష్ణ యూత్ సభ్యులు ముందుకు సాగుతున్నారని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని వజ్రేష్ యాదవ్ ఆకాంక్షించారు. శ్రీ కృష్ యూత్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అండగా నిలుస్తూ, గత 24 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నామని జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మెట్టు బాల్ రెడ్డి, దత్తసాయి, రామ్, దినేష్, అరుష్, ధీరజ్, సుహాస్, వికలాంగుల కాలనీ సీనియర్ నాయకులు నర్సింహ గౌడ్, ఉపేందర్ గౌడ్, అర్బన్ లోకల్ బాడీ వికలాంగుల అధ్యక్షులు ఆకుల లింగమల్లు యాదవ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు సయ్యద్ గౌస్, మూర్తి, శ్రీ కృష్ణ యూత్ అడ్వైజర్ డి.రాజు, సునీల్ విశ్వనాథ్, గిరిబాబు, చైర్మన్ బాలరాజ్ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు బాలకృష్ణ, భాస్కర్, యూత్ సభ్యులు సతీష్, రాజు, శివానంద్ రెడ్డి, భరత్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు తప్పిన సికింద్రాబాద్-శాలీమార్ ఎక్స్‌ప్రెస్



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:** సికింద్రాబాద్-శాలీమార్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం తప్పింది. ఈ వీక్లీ స్పెషల్ రైలుకు చెందిన మూడు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని సౌత్-ఈస్ట్రన్ రైల్వే సీపీఆర్‌వో వెల్లడించారు.

పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాకు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్పూర్ స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు మధ్య ట్రాక్ నుంచి వెలుపలి ట్రాక్‌కు మారుతుండగా ప్రమాదవశాత్తూ మూడు బోగీలు పట్టాలు తప్పాయి. వీటిలో రెండు ప్రయాణికుల బోగీలు కాగా.. ఒక పార్సిల్ వ్యాన్ అని అధికారులు తెలిపారు.

సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికులను బస్సుల్లో కోల్‌కతాకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు.

## క్యూ2లో 23 శాతం వృద్ధితో రూ.19,782 కోట్లకు లాభం

# ఎస్‌బీఐ భళా




**దేశీయ** బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ మెరుగైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికానికి (క్యూ2) బ్యాంక్ రూ.19,782 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఇదే కాలానికి ఆర్జించిన రూ.16,099 కోట్ల లాభంతో పోలిస్తే 23 శాతం వృద్ధి కనబరిచింది. వడ్డీయేతర ఆదాయం పుంజుకోవడం, ట్రెజరీ కార్యకలాపాల ద్వారా లాభాలు పెరగడం ఇందుకు ప్రధానంగా దోహదపడింది. కాగా, ఈ క్యూ2లో ఎస్‌బీఐ స్టాండ్‌ఎలోన్ లాభం రూ.18,331 కోట్లుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరం క్యూ2లో నమోదైన రూ.14,330 కోట్లు, ఈ జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికం (క్యూ1)లో గడించిన రూ.17,035 కోట్ల స్టాండ్ ఎలోన్ లాభం కంటే అధికమిది. బ్యాంక్ కొత్త చైర్మన్‌గా తెలంగాణకు చెందిన చల్లా శ్రీనివాసులు శెట్టి బాధ్యతలు చేపట్టిన ఈ సెప్టెంబరు త్రైమాసికంలో ఎస్‌బీఐ మొత్తం ఆదాయం రూ.1.29 లక్షల కోట్లకు ఎగబాకింది. 2023-24 క్యూ2 లో రెవెన్యూ రూ.1.12 లక్షల కోట్లుగా నమోదైంది. అయితే, మొత్తం వ్యయాలు సైతం రూ.92,752 కోట్ల స్థాయి నుంచి ఈ క్యూ2లో రూ.99,847 కోట్లకు పెరిగాయి.

ఈ జూలై-సెప్టెంబరు కాలానికి ఎస్‌బీఐ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) వార్షిక ప్రాతిపదికన 5.37 శాతం పెరుగుదలతో రూ.41,620 కోట్లుగా నమోదైంది. ఈ సమయంలో బ్యాంక్ రుణాల్లో 15 శాతం వృద్ధి నమోదైనప్పటికీ, నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) 0.15 శాతం తగ్గి 3.14 శాతానికి జారుకోవడం వడ్డీ ఆదాయ వృద్ధిని పరిమితం చేసింది.

**వడ్డీయేతర ఆదా యం 42 శాతం వృద్ధితో రూ.15,271 కోట్లకు పుంజుకుంది. ఫారెక్స్, ట్రెజరీ లాభాలు పెరగడం ఇందుకు తోడ్పడింది.**

ఆస్తుల నాణ్యత విషయానికొస్తే, ఈ క్యూ2లో కొత్తగా రూ.3,831 కోట్ల రుణాలు మొండి పద్దులుగా మారాయి. ఈ జూన్ 30 నాటికి 2.21 శాతంగా ఉన్న బ్యాంక్ మొండి బకాయిలు లేదా స్థూల నిరర్థక ఆస్తులు (గ్రాస్ ఎన్‌పీఏ) సెప్టెంబరు 30 నాటికి 2.13 శాతానికి తగ్గాయి. అయితే, మొండి బకాయిల కోసం కేటాయింపులు మాత్రం దాదాపు రెట్టింపై రూ.3,631 కోట్లకు పెరిగాయి.

**గతంలో బ్యాంక్ పద్దుల్లోంచి కొట్టివేసిన మొండిబాకీల్లో రూ.2,300 కోట్లను ఈ క్యూ2లో తిరిగి వసూలు చేయగలిగినట్లు శ్రీనివాసులు శెట్టి తెలిపారు.**

బ్యాంక్ అనుబంధ విభాగాల విషయానికొస్తే, జీవిత బీమా వ్యాపారం లాభం ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధానికి (ఏప్రిల్-సెప్టెంబరు) రూ.1,049 కోట్లకు పెరిగింది. క్రెడిట్ కార్డు వ్యాపార విభాగ లాభం రూ.999 కోట్లకు పరిమితం కాగా.. ఫండ్స్ మేనేజ్‌మెంట్ విభాగ లాభం రూ.1,347 కోట్లకు పెరిగింది. జనరల్ ఇన్సూరెన్స్ విభాగ లాభం రూ.414 కోట్లకు పుంజుకుంది.

### వచ్చే ఫిబ్రవరి తర్వాతే రెపో తగ్గింపు

వచ్చే ఏడాది ఫిబ్రవరికి ముందు ఆర్‌బీఐ ప్రామాణిక వడ్డీ (రెపో) రేటును తగ్గించకపోవచ్చని శ్రీనివాసులు శెట్టి అన్నారు. అయితే, తమ రుణాల్లో 42 శాతం.. రెపో వంటి బహిరంగ మార్కెట్ ప్రామాణిక రేట్లతో అనుసంధానితమై లేవని.. బ్యాంక్ నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) మెరుగైన స్థాయిలో కొనసాగించేందుకు ఇది దోహదపడుతున్నదన్నారు. బ్యాంకుల ఎన్ఐఎంలు నిలకడగా సాగనున్నాయని, డిపాజిట్లపై వడ్డీ రేట్లు ఇప్పటికే పతాక స్థాయికి చేరాయన్నారు.

### వార్షిక లాభం.. రూ.లక్ష కోట్ల లక్ష్యం

ఈ ఆర్థిక సంవత్సరానికి 14-16 శాతం రుణ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎస్‌బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు. అయితే, డిపాజిట్ల వృద్ధిని మాత్రం గతంలో అంచనా వేసిన 12-13 శాతం నుంచి 10 శాతానికి తగ్గించుకున్నట్లు తెలిపారు. దేశంలోని వాణిజ్య సంస్థల్లోకెల్లా ఎస్‌బీఐదే అత్యధిక నికర లాభమన్న శెట్టి.. పూర్తి ఆర్థిక సంవత్సర నికర లాభాన్ని రూ.లక్ష కోట్ల స్థాయికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ లక్ష్యంలో భాగంగా తొలుత బ్యాంక్ నిర్వహణ లాభాన్ని రూ.లక్ష కోట్ల స్థాయికి పెంచి, ఆ తర్వాత నికర లాభాన్నీ ఆ స్థాయికి చేర్చాలనుకుంటున్నట్లు శుక్రవారం బ్యాంక్ ఆర్థిక ఫలితాలు విడుదల చేసిన అనంతరం మీడియాతో అన్నారు. అయితే, ఎప్పటిలోగా ఈ లక్ష్యాన్ని చేరుకోనున్న విషయంపైన మాత్రం ఆయన స్పష్టతనివ్వలేదు. సెప్టెంబరుతో ముగిసిన ప్రథమార్ధంలో ఎస్‌బీఐ నిర్వహణ లాభం రూ.63,895 కోట్లకు చేరుకుంది.



# రతన్ టాటా చేసిన పని నాకింకా గుర్తుంది

### ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్

'రతన్ టాటా' మనల్ని విడిచిపెట్టి నేటికి నెల రోజులు అవుతోంది. సమాజంలోని ప్రతి రంగంలోనూ ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. భారతీయ పరిశ్రమకు ఆయన సహకారం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగానే ఉంటుందని.. ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు.

ఎంతోమంది అనుభవజ్ఞులైన పారిశ్రామికవేత్తలు, వర్ధమాన వ్యాపారవేత్తలు, కష్టపడి పనిచేసే నిపుణులు కూడా రతన్ టాటా మృతికి సంతాపం తెలిపారు. ఆయన లేరనే మాట భారతదేశాన్ని మాత్రమే కాకుండా.. ప్రపంచంలోని చాలా దేశాలను బాధించింది. ఎంతోమంది యువతకు స్ఫూర్తిగా నిలిచిన రతన్ టాటా.. నాయకత్వంలో టాటా గ్రూప్ కొత్త శిఖరాలకు చేరుకుందని మోదీ పేర్కొన్నారు.

రతన్ టాటా అంటే.. మొదట గుర్తొచ్చేది కరుణ మాత్రమే కాదు. ఇతరుల కలలను నిజం చేసుకోవడానికి.. ఆయన ఇచ్చే మద్దతు కూడా అని తెలుస్తోంది. భారతదేశ స్టార్టప్ వ్యవస్థకు మార్గదర్శకత్వం వహించిన ఆయన, యువ పారిశ్రామికవేత్తల ఆశలు, ఆకాంక్షలను అర్థం చేసుకున్నారు. దేశ భవిష్యత్తును రూపొందించడానికి వారిలో ఉన్న సామర్థ్యాన్ని గుర్తించారు.

రతన్ టాటా స్ఫూర్తితో ఎంతోమంది భావి నాయకులు పుట్టుకొస్తారు. ఇది దేశాన్ని ప్రపంచ స్థాయిలో అగ్రగామిగా ఉండటానికి సహకరిస్తుంది. ఆయన గొప్పతనం బోర్డ్‌రూమ్‌కు లేదా తోటి మానవులకు సహాయం చేయడానికి మాత్రమే పరిమితం కాలేదు. ప్రతి జీవరాశిమీద ఆయన కరుణ పొంగిపొర్లింది.



జంతు సంక్షేమంపై దృష్టి సారించే ప్రతి ప్రయత్నానికి రతన్ టాటా మద్దతు ఇచ్చారు. ఎప్పుడూ కుక్కలతో ఉన్న ఫోటోలను తన సోషల్ మీడియా ఖాతాల్లో షేర్ చేస్తూ ఉండేవారు. కోట్లాది మంది భారతీయులకు.. రతన్ టాటా దేశభక్తి సంక్షోభ సమయంలో స్పష్టంగా కనిపించిందని మోదీ వెల్లడించారు.

వ్యక్తిగతంగా చెప్పాలంటే.. గుజరాత్‌లో కొన్నేళ్లు ఆయనతో కలిసి సన్నిహితంగా కలిసి పనిచేశాను. అక్కడ అతను చాలా ఇష్టంతో అనేక ప్రాజెక్టులలో పెట్టుబడి పెట్టారు. కొన్ని వారాల క్రితం, నేను స్పెయిన్ ప్రభుత్వ అధ్యక్షుడు పెడ్రో సాంచెజ్‌తో కలిసి %జ%-295 విమానాలను తయారు చేసే ఒక ఎయిర్‌క్రాఫ్ట్ కాంప్లెక్స్‌ను ప్రారంభించాము. ఇది ప్రారంభం కావడానికి రతన్ టాటా కృషి చాలా ఉందని మోదీ పేర్కొన్నారు.

నేను ఎప్పటికీ రతన్ టాటాను మర్చిపోను. పాలనకు సంబంధించిన విషయాలపైన, అయన ప్రభుత్వానికి ఇచ్చిన మద్దతు.. ఎన్నికల విజయాల తర్వాత తెలియజేసిన అభినందనలు.. ఇవన్నీ ఎప్పటికీ గుర్తుండిపోతాయని పీఎం మోదీ వెల్లడించారు.

**రతన్ టాటా కఠిన నిర్ణయం: వెలుగులోకి కీలక విషయాలు**

స్వచ్ఛ్ భారత్ మిషన్‌కు రతన్ టాటా ఇచ్చిన మద్దతు నా హృదయానికి దగ్గరగా ఉంది. భారతదేశ పురోగతికి పరిశుభ్రత చాలా ముఖ్యమని ఆయన భావించారు. అక్టోబరు ప్రారంభంలో స్వచ్ఛ భారత్ మిషన్ పదవ వార్షికోత్సవం సందర్భంగా ఆయన చేసిన వీడియో సందేశం నాకు ఇప్పటికీ గుర్తుందని మోదీ అన్నారు.

# ఎల్ఐసీ లాభం రూ.7,621 కోట్లు

ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసీ) సెప్టెంబరు 30వ తేదీతో ముగిసిన రెండో త్రైమాసిక నికర లాభంలో 3.8 శాతం క్షీణత నమోదు చేసింది. గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోల్చితే లాభం రూ.7,925 కోట్ల నుంచి రూ.7,621 కోట్లకు తగ్గింది. అయితే ప్రీమియంల ద్వారా సమకూరిన ఆదాయం మాత్రం రూ.1,09,397 కోట్ల నుంచి రూ.1,19,901 కోట్లకు పెరిగింది. ఇతర ఆదాయం మాత్రం రూ.248 కోట్ల నుంచి రూ.145 కోట్లకు పడిపోయింది.

### ఆరోగ్య బీమాలోకి ప్రవేశం

ఆరోగ్య బీమా అందిస్తున్న ఏదైనా ఒక కంపెనీలో వాటాలు కొనుగోలు చేసే విషయంలో నిర్ణయం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తీసుకుంటామని ఎల్ఐసీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ సిద్ధార్థ మొహంతి తెలిపారు. ప్రస్తుతం క్షేత్రస్థాయి పని జరుగుతోందని, సరైన కంపెనీ కోసం అన్వేషణ కొనసాగుతున్నదని ఆయన చెప్పారు. ఎంత మొత్తంలో వాటా తీసుకుంటారు అన్న ప్రశ్నకు కంపెనీ విలువ సహా పలు అంశాలపై అది ఆధారపడి ఉంటుందన్నారు. క్షేత్ర స్థాయి పని పూర్తి కాగానే అనుమతి కోరుతూ బోర్డుకు ప్రతిపాదన పంపుతామని మొహంతి తెలిపారు.



# రూ. 2 కోట్లు సంపాదించాలంటే రోజు ఎంత పొదుపు చేయాలి..

మీరు ప్రస్తుతం సాధారణ జీవనశైలిలో జీవించాలనుకున్నప్పటికీ, ద్రవ్యోల్బణాన్ని అధిగమించడానికి మీరు ప్రతినెల కూడా కొంత మొత్తాన్ని సేవ్ చేయాలి. ఇలా ప్రతి రోజు కొంత మొత్తాన్ని సేవ్ చేసుకోవడం అలవాటు చేసుకుంటే, మీరు దీర్ఘకాలంలో రెండు కోట్ల రూపాయలను సంపాదించవచ్చు.

పెట్టుబడి ప్రాథమిక మంత్రం ఏమిటంటే, మీరు ఎంత చిన్న వయస్సులో పొదుపు చేయడం ప్రారంభిస్తే.. మీకు భవిష్యత్తులో అన్ని ఎక్కువ ప్రయోజనాలు లభిస్తాయి. ఇలా చేయడం ద్వారా మీరు దీర్ఘకాలంలో పొదుపుపై భారీ రాబడిని పొందవచ్చు. అదే సమయంలో ఇది భవిష్యత్తులో డబ్బు ఒత్తిడి నుంచి కూడా మిమ్మల్ని దూరం చేస్తుంది. మీకు మ్యూచువల్ ఫండ్ సిప్ అనేది మంచి ఎంపిక.

**తక్కువ మొత్తంలో:** మ్యూచువల్ ఫండ్ సిప్ విధానంలో మీ మొత్తం డబ్బును ఒకేసారి పెట్టుబడి పెట్టడానికి బదులుగా ప్రతి నెలా కొద్ది కొద్దిగా పెట్టుబడి చేసుకోవడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. ఇందులో మీరు పెట్టుబడిని ప్రారంభించేటప్పుడు ప్రతి నెల ఎంత పెట్టుబడి పెట్టాలో నిర్ణయించుకోవచ్చు. %బాఞ్మా%ని 5 సంవత్సరాలు, 10 సంవత్సరాలు, 15 సంవత్సరాలు, 20 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు కూడా అమలు చేసుకోవచ్చు. దీర్ఘకాలంలో ప్రతి ఏటా 12 నుంచి 20 శాతం రాబడిని ఇస్తున్న అనేక మ్యూచువల్ ఫండ్‌లు మార్కెట్లో అమల్లో ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మీరు దీర్ఘకాలిక పెట్టుబడి ద్వారా మంచి ఫండ్‌ను సృష్టించుకోవచ్చు.

**దీర్ఘకాలంలో మంచి రాబడులు:** ప్రస్తుతం మీరు దీర్ఘకాలంలో రూ. 2 కోట్ల నిధిని సమీకరించాలని అనుకుంటే ప్రతి రోజు 700 రూపాయలు పొదుపు చేయాలి. అంటే నెలకు రూ. 21 వేలు సిప్ విధానంలో ఇన్వెస్ట్ చేయాలి. ఉదాహరణకు మీకు 30 ఏళ్లు ఉన్నప్పుడు ఈ పొదుపు చేయడం ప్రారంభిస్తే, మీ వయస్సు 50 ఏళ్లు వచ్చే నాటికి మీకు రెండు కోట్ల రూపాయలు లభిస్తాయి. అంచనా వేసిన రాబడి 12 శాతంగా పరిగణించబడుతుంది. అంటే మీరు 20 ఏళ్ల పాటు ప్రతి నెలకు రూ. 21 వేలు సేవ్ చేయాల్సి ఉంటుంది.

**10 వేలు చెల్లిస్తే..:** ఆ క్రమంలో మీరు చేసిన పెట్టుబడి మొత్తం రూ. 50,40,000 కాగా, మీకు లభించేది మాత్రం రూ. 2,09,82,106. ఒక వేళ మీరు తక్కువ మొత్తంతో పెట్టుబడి చేయాలనుకుంటే మాత్రం చెల్లించే సమయం పెరుగుతుంది. ఉదాహరణకు ఇదే 2 కోట్ల మొత్తం కోసం మీరు ప్రతి నెల రూ. 10 వేలు చెల్లిస్తే చాలు. కానీ దీనికోసం మీరు 25 ఏళ్లపాటు చెల్లించాల్సి ఉంటుంది.

# పసిడి ప్రియులకు షాక్..



బంగారం, వెండి కొనుగోలు చేయాలని చూస్తున్న వారికి షాకింగ్ న్యూస్. ఎందుకంటే నిన్న భారీగా తగ్గిన ఈ ధరలు నేడు మాత్రం పుంజుకున్నాయి. అయితే ఇవి ఏ మేరకు తగ్గాయి. ఏ నగరాల్లో రేట్లు ఎలా ఉన్నాయనే విషయాలను తెలుసుకుందాం. భారతీయ సంస్కృతిలో బంగారానికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. దీనిని కొంత మంది పెట్టుబడిగా ఉపయోగిస్తే, మరికొంత మంది మాత్రం సంప్రదాయ పండుగలు, వివాహాల సమయంలో కొనుగోళ్లు చేస్తుంటారు. ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ సంఘటనలు, సరఫరా వంటి అనేక కారణాల వల్ల ఈ ధరలు మారుతుంటాయి. నిన్నటితో పోలిస్తే ఈరోజు మాత్రం ధరలు పుంజుకున్నాయి.

# ఘాటెక్కిన ఉల్లి.. భారీగా పెరిగిన ధరలు



నిత్యావసర ధరలు సామాన్య ప్రజల మీద అధిక ప్రభావాన్ని చూపిస్తున్న తరుణంలో.. ఉల్లి రేట్లు పెరిగి ఒక్కసారిగా షాకిచ్చాయి. ఢిల్లీ, ముంబైలలో రూ. 40 నుంచి రూ. 60 మధ్య ఉన్న కేజీ ఉల్లి ధర.. రూ. 70 నుంచి రూ. 80కి పెరిగింది. వెల్లుల్లి ధరలు.. ఉల్లి ధరలకు రెట్టింపు ఉన్నాయి. ధరల పెరుగుదల కుటుంబ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. దీనిపైన వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. సీజన్ ప్రకారం ఉల్లి ధరలు తగ్గాల్సి ఉంది, కానీ ధరలు పెరిగాయని కొందరు వాపోతున్నారు.దేశంలోనే అధికంగా ఉల్లి పండించే రాష్ట్రమైన మహారాష్ట్రలో అక్టోబర్ నెలలో భారీ వర్షాలు కురవడంతో.. ఉల్లి సాగు ఆలస్యమైంది. దీంతో పంజాబ్, హర్యానా, చండీగఢ్ వంటి ఉత్తర భారత రాష్ట్రాలలో కూడా సరఫరా కొరత ఏర్పడింది. ఉల్లి సరఫరా తగ్గుదల ఇలాగే కొనసాగితే.. కేజీ ధర వంద రూపాయలకు చేరే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు.



# 'గేమ్ చేంజర్' అదిరింది

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో 10 జనవరి, 2025న సంక్రాంతి స్పెషల్‌గా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా నవంబర్ 9న లక్నోలో ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ గ్రాండ్‌గా జరిగిన ఈవెంట్‌లో విడుదల చేశారు. లక్నోలోనే కాకుండా 11 చోట్ల (హైదరాబాద్-సుదర్శన్, వైజాగ్- సంగం శరత్, రాజమండ్రి-శివ జ్యోతి, విజయవాడ-శైలజ, కర్నూల్- వి మెగా, నెల్లూర్-ఎస్2 థియేటర్, బెంగళూర్- ఊర్వశి థియేటర్, అనంతపూర్-త్రివేణి, తిరుపతి-పి.జి.ఆర్, ఖమ్మం-ఎస్వీసీ (శ్రీతిరుమల) ఈ టీజర్‌ను అభిమానుల సమక్షంలో విడుదల చేయడం విశేషం. ఈ టీజర్ ఎలా ఉందంటే..

కుమారుడి పెళ్లిలో కన్నీటితో కూలబడిన స్టార్ యాక్టర్

రామ్ చరణ్ రియల్ క్యారెక్టర్ అన్నట్లుగా 'బేసిగ్గా రామ్ అంత మంచోడు ఇంకోడు లేడు' అంటూ చుట్టూ కొండలు, వర్షంతో ఓ గ్రామాన్ని రివీల్ చేశారు. ఆ తర్వాత షాట్ అదిరింది. రామ్ చరణ్ ఒళ్లు ఇరగదీస్తూ.. రెండు చేతులు పైకెత్తి ఇరగదీస్తుంటే ఫట్ ఫట్ మంటున్న శబ్ధంతో చూపించి.. వెంటనే మరో రామ్ చరణ్‌ని పరిచయం చేస్తూ.. హెలికాప్టర్ షాట్ చూపించారు. 'కానీ వాడికి కోపం వస్తే.. వాడంత చెడ్డోడు ఇంకొకడు ఉండడు' అంటూ రామ్ చరణ్‌ని యాక్షన్‌ని షాట్స్ చూపించారు. మళ్లీ మరో బైక్ షాట్‌తో.. కేక అన్నట్లుగా రామ్ చరణ్‌ని రివీల్ చేశారు. ఇక అక్కడి నుంచి రామ్ చరణ్ చేసిన రెండు పాత్రలని మిళితం చేస్తూ.. స్టోరీ లైనప్‌ని చిన్నగా హింట్ ఇచ్చారు. కలర్ ఫుల్ సాంగ్స్, ఫ్యామిలీ డ్రామా, పాలిటిక్స్ ఇలా అన్నీ కోణాలను టచ్ చేస్తూ.. ఓ బాంబ్ బ్లాస్ట్‌తో టీజర్‌ని సీరియస్ మూడ్‌లోకి తీసుకెళ్లారు. 'ఏం చేశాడ్రా వాడు' అంటూ మరికొన్ని పాత్రలను పరిచయం చేసి.. 'నన్ను మీరెవరూ అంచనా వేయలేరు' (ఐయామ్ అన్‌ప్రిడిక్టబుల్) అంటూ రామ్ చరణ్ డైలాగ్‌తో టీజర్‌ని ముగించారు.ఓవరాల్‌గా అయితే మాత్రం ఈ మాస్ అండ్ పవర్ ప్యాక్డ్ టీజర్ సినిమాపై అంచనాలు పెంచేదిగా ఉంది. మ్యూజిక్, కెమెరా వర్క్ అన్నీ కూడా ఒకదానిని మించి ఒకటి అన్నట్లుగా టీజర్‌ని ఎలివేట్ చేస్తున్నాయి. సంక్రాంతికి రికార్డులు ఎలా బ్రేక్ కాబోతున్నాయో అంచనా వేయడం కష్టమే అనేలా ఈ టీజర్‌ని మేకర్స్ కట్ చేశారు. ప్రస్తుతం ఈ టీజర్ టాప్‌లో ట్రెండ్ అవుతోంది.

సాయిపల్లవి పై మరోసారి ప్రశంసల వర్షం కురిపించారు నటి జ్యోతిక . ఆమె యాక్టింగ్ స్కిల్స్‌ను కొనియాడారు. 'అమరన్' వీక్షించి సాయిపల్లవి పై నటి జ్యోతిక ఇటీవల ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి ఆమెను పొగడ్తలతో ముంచెత్తారు. ఆ చిత్రంలో ఆమె యాక్టింగ్‌ను మెచ్చుకున్నారు. దీనికి సంబంధించిన ఓ పోస్ట్ నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది.

# నువ్వు గొప్ప నటివి





మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథను ఆధారంగా చేసుకుని రూపుదిద్దుకున్న చిత్రం 'అమరన్'. శివ కార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటించారు. ఈ చిత్రాన్ని జ్యోతిక వీక్షించారు. సినిమా అద్భుతంగా ఉందని.. ముఖ్యంగా క్లైమాక్స్‌లో సాయిపల్లవి యాక్టింగ్ బాగుందంటూ ఇటీవల ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. దీనిపై సాయిపల్లవి స్పందించారు. "మీరు మా సినిమా చూస్తున్నారని టీమ్ చెప్పినప్పటి నుంచి మీకు నచ్చుతుందో లేదోనని నేనెంతో కంగారుపడ్డాను. మీ మాటలు నాకెంతో విలువైనవి. ఈ సినిమా మీకు నచ్చినందుకు ఆనందంగా ఉంది" అని చెప్పారు. ఈ పోస్ట్‌పై తాజాగా జ్యోతిక రిప్లై ఇస్తూ మరోసారి మెచ్చుకున్నారు. "సాయి.. నీ వర్క్ నాకు ఎప్పుడూ నచ్చుతుంది. నువ్వు గొప్ప నటివి. అద్భుతమైన పాత్రలు ఎంచుకోవడమే కాకుండా వాటికి సరైన న్యాయం చేస్తున్నావు. ఎల్లప్పుడూ నిన్ను ఇష్టపడుతూనే ఉంటా. 'అమరన్' క్లైమాక్స్‌లో నీ నటన అద్భుతంగా ఉంటుంది. అది నాకెంతో నచ్చేసింది. కెరీర్ పరంగా మరెన్నో ఉన్నత శిఖరాలు అందుకోవాలని కోరుకుంటున్నా" అని రాసుకొచ్చారు. మేజర్ ముకుంద్ వరదరాజన్ సతీమణి ఇందుగా సాయిపల్లవి నటన సినీ ప్రియులను కట్టిపడేసింది. ఇందులో భాగమైనందుకు ఆనందంగా ఉందని ఇప్పటికే ఆమె పలు సందర్భాల్లో తెలియజేశారు. ఈ సినిమా అవకాశం వచ్చినప్పుడు.. నా పాత్ర ఎలా ఉంటుంది? ఎంత నిడివి ఉంటుంది? అని ఎక్కువగా ఆలోచించలేదు. ఇది నాకు చాలా ముఖ్యం అనుకున్నా అంతే అని తెలిపారు.



# ప్రధాని ఇంటికి వరుణ్ తేజ

**మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్** ప్రస్తుతం 'మట్కా' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా గడుపుతున్నారు. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్,ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి హై బడ్జెట్‌తో నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ట్రైలర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన మట్కా ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ క్రమంలోనే వరుణ్ తేజ్ మాజీ ప్రధాని ఇంటికి వెళ్లారు, ఆయనతో పాటు తన ఫ్యామిలీ మొత్తం ఉంది. ఇంతకీ వాళ్లంతా ప్రధాని ఇంటికి ఎందుకు వెళ్లారంటే.. ప్రస్తుతం వరుణ్ తేజ్ ఫ్యామిలీ మొత్తంతో మణికొండలో నివసిస్తున్నారు. తాజాగా ఇప్పుడు జూబ్లీ హిల్స్‌లోనే ఒక లక్కీ హౌస్‌కి మారారు. ఆ ఇల్లు మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకి చెందినది. ఆయన ఈ ఇంటికి మారిన తర్వాతే ప్రధాన మంత్రి అయ్యారు. కాలక్రమేనా ఈ భవంతిని మైత్రి మూవీ మేకర్స్ సంస్థ అద్దెకి తీసుకుంది. ఇందులో ఉన్నపుడే ఉప్పెన, వీరసింహారెడ్డి, వాల్తేర్ వీరయ్య, సర్కారు వారి పాట చిత్రాలను నిర్మించారు. అయితే ఎందుకో మైత్రి మూవీ మేకర్స్ ఈ ఇంటిని వదిలేయడంతో.. వరుణ్ ఈ బిల్డింగ్‌ని అద్దెకు తీసుకున్నారు. నాగబాబు తన వైఫ్, లావణ్య త్రిపాఠి, నిహారిక కూడా ఈ ఇంటికి షిఫ్ట్ అయిపోయారు. ఈ లక్కీ హౌస్‌లోకి మారిన తర్వాత వీరి లక్ ఎలా మారనుందో వేచి చూడాల్సిందే. దీపావళి పండుగ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఈ ఇంటికి వచ్చారని వరుణ్ తెలిపాడు. ఆయన ఇల్లంతా తిరిగి చూసి, తన గదిని చూసినట్లు వరుణ్ అన్నాడు. ఇక ఈ ఇంటి ఇంటీరియర్స్ కోసం కోటిన్నర నుండి రెండు కోట్లు ఖర్చు పెట్టారట.

# బడ్జెట్ విని షాకయ్యా.. కిరణ్ ఇన్‌స్పిరేషన్





కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన మూవీ 'క'. తన్వీరామ్, నయన సారిక హీరోయిన్స్‌గా నటించిన ఈ చిత్రానికి సుజీత్, సందీప్ దర్శకులు. చింతా గోపాల్ రెడ్డి నిర్మించిన ఈ మూవీని వంశీ నందిపాటి రిలీజ్ చేశారు. బాక్సాఫీస్ హిట్ అందుకున్న ఈ మూవీ సక్సెస్ మీట్‌ను శనివారం నిరవ్హించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న బన్నీవాసు మాట్లాడుతూ.. నాకు మనస్ఫూర్తిగా అనిపిస్తే తప్ప ఇలాంటి వేడుకలకు రాను. ఈ సినిమా నాకు బాగా నచ్చింది. క్లైమాక్స్ అస్సలు ఊహించలేదు. స్క్రీన్‌ప్లేలో చిన్న తప్పు కూడా లేదు. ఈ మధ్య కాలంలో చూసిన బెస్ట్ స్క్రీన్‌ప్లే ఇది. ఈ సినిమాలో పనిచేసిన అందరికి మంచి భవిష్యత్ ఉండాలని కోరుకుంటున్నాను. సినిమా బడ్జెట్ విని షాకయ్యాను. వంశీ నందిపాటి నాకు రేట్ చెప్పకుండా సినిమా హక్కులు కొన్నాడు. ఆ నెంబర్ తెలిసి కంగారు పడ్డాను. వంశీ సినిమాను నమ్మాడు కాబట్టే ఈ రోజు డబ్బులు వచ్చాయి. సినీ పరిశ్రమలో ఛాన్స్ క్రియేట్ చేసుకున్న వ్యక్తులు ఎదుగుతారు. కిరణ్ అవకాశం క్రియేట్ చేసుకున్నాడు, చాలా కష్టపడ్డాడు. చాలా మంది కిరణ్ పడిపోయాడు.. ఇక పని అయిపోయింది అన్నారు. కానీ అతను పోరాటం ఆపలేదు.

# తెలుగుతో పాటు తమిళ్‌లో.. మళ్లీ అవకాశాలు



జీవితంలో ఎవరికైనా జయాపజయాలు సహజం. విజయాలతో విర్రవీగిన మహామహులు కూడా అపజయాలను చవి చూశారు. ఇందుకు సినీ తారలు అతీతం కాదు. నటి పూజాహెగ్డే విషయానికి వస్తే ఈ ఉత్తరాది భామ గత 12 ఏళ్ల క్రితం టాలీవుడ్,కోలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చారు. అయితే, తెలుగులోనే ఎక్కువ చిత్రాల్లో నటించారు. తమిళ చిత్రాల నుంచి ఎప్పుడో ఎగ్జిట్ అయిపోయారు. ఇప్పుడు రీఎంట్రీలో కూడా తెలుగుతో పాటు తమిళ్‌లో మళ్లీ అవకాశాలు దక్కుతున్నాయి. గతంలో మహేశ్‌బాబు, అల్లు అర్జున్ వంటి స్టార్ హీరోలతో నటించిన చిత్రాలు సూపర్‌హిట్ కావడంతో పూజాహెగ్డేకు ఒక్కసారిగా స్టార్‌డమ్ వచ్చేసింది. దీంతో కోలీవుడ్ స్వాగతం పలికింది. అయితే అలా తమిళంలో విజయ్ సరసన నటించిన బీస్ట్ చిత్రం కూడా పూర్తిగా నిరాశ పరిచింది. అదే సమయంలో టాలీవుడ్, బాలీవుడ్‌లో పూజాహెగ్డే నటించిన చిత్రాలు ఫ్లాప్ కావడంతో ఇక ఈ అమ్మడి పనైపోయింది అనే ప్రచారం జోరందుకుంది. కాగా ప్రస్తుతం హిట్స్ లేకపోయినా భారీ అవకాశాలు పూజాహెగ్డే తలుపు తట్టడం విశేషం. తమిళంలో సూర్యకు జంటగా కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో నటించి పూర్తి చేశారు. తాజాగా నటుడు విజయ్‌తో ఆయన 69వ చిత్రంలో జత కడుతున్నారు. అలాగే తెలుగులోనూ అవకాశాలు రావడం మొదలెట్టాయి. ఈ సందర్భంగా నటి పూజాహెగ్డే ఒక భేటీలో తన కెరీర్ గురించి పేర్కొంటూ తన మార్కెట్ పడిపోయిందనే ప్రచారం గురించి తాను ఎప్పుడూ పట్టించుకోలేదన్నారు. అలాగే అపజయాల గురించి బాధ పడిందిలేదు, భయపడింది లేదన్నారు. తన వరకూ తాను తన పాత్రలకు వంద శాతం న్యాయం చేస్తున్నానని, మంచి టైమ్ కోసం సహనంగా ఎదురు చూస్తున్నానని అన్నారు. ప్రస్తుతం 5 చిత్రాల్లో నటిస్తున్నట్లు ,అందులో రెండు తమిళం, ఒక హిందీ చిత్రాలు ఉన్నాయని నటి పూజాహెగ్డే పేర్కొన్నారు.

# మహేష్ బాబు మేనల్లుడి సినిమా వాయిదా..



సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా నటించిన సెకండ్ మూవీ 'దేవకి నందన వాసుదేవ' వాయిదా పడింది. ఈ సినిమా అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ప్రేక్షకులని అలరించడానికి సిద్ధంగా వున్నట్లుగా ఇటీవల మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. ముందుగా ఈ చిత్రాన్ని నవంబర్ 14న విడుదల చేయాలని భావించారు. అయితే, విడుదల తేదీని ఒక వారం ముందుకు తీసుకెళ్లారు. 'గుణ 369'తో హిట్ కొట్టిన అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. శనివారం ఈ చిత్రాన్ని వాయిదా వేస్తున్నట్లుగా తెలుపుతూ.. మేకర్స్ న్యూ రిలీజ్ డేట్‌ని కూడా విడుదల చేశారు. దీంతో 'దేవకీ నందన వాసుదేవ' చిత్రం నవంబర్ 14న కాకుండా.. నవంబర్ 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్ల కోసం మేకర్స్‌కి ఒక వారం అదనంగా లభిస్తుంది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన పాటలు, గ్లింప్స్ మంచి స్పందనను రాబట్టుకోవడమే కాకుండా.. అశోక్ గల్లాని సరికొత్తగా ప్రజంట్ చేశాయి. ఈ హైలీ యాంటిసిపేటెడ్ సినిమాలో అశోక్ గల్లా కంప్లీట్ మాస్, యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో కనిపించనున్నారు.

# ఆ రెండు వికెట్లే అత్యంత కీలకం

## సూర్యకుమార్ యాదవ్

దక్షిణాఫ్రికాతో నాలుగు టీ20ల సిరీస్‌లో భారత్ శుభారంభం చేసింది. డర్బన్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. సంజూశాంసన్ సెంచరీతో కదం తొక్కాడు. బౌలర్లు సమయోచితంగా రాణించి జట్టును గెలిపించారు. భారీ లక్ష్యం ఉంచినప్పటికీ.. సఫారీ జట్టులో అత్యంత డేంజరస్ బ్యాటర్లు క్లాసెన్, డేవిడ్ మిల్లర్‌కు త్వరగా అడ్డుకట్ట వేయడంతో టీమ్ఇండియా విజయం సులువైంది. ఇదే అభిప్రాయాన్ని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వెల్లడించాడు. సంజూశాంసన్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు.



"డర్బన్‌లో మరోసారి విజయం సాధించడం ఆనందంగా ఉంది. టీ20ల్లో మేం ఆడే బ్రాండ్ క్రికెట్‌లో ఎలాంటి మార్పు చేయలేదు. అదే దూకుడు కొనసాగించాం. గత మూడు, నాలుగు సిరీసుల నుంచీ ఇదే పంథాలో పయనిస్తున్నాం. సంజూశాంసన్ వరుసగా సెంచరీలు సాధించడం బాగుంది. అతడు పడిన కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కింది. 90ల్లో ఉన్నా సరే బౌండరీలు కొట్టేందుకు ఏమాత్రం వెనుకాడడు. జట్టే ప్రధానమని భావించే క్రికెటర్. మా బౌలర్లు కీలక సమయంలో అదరగొట్టారు. అత్యంత డేంజరస్ బ్యాటర్లు హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్‌ను త్వరగా ఔట్ చేయగలిగాం. వరుణ్ చక్రవర్తి తన మాయాజాలం ప్రదర్శించాడు. స్పిన్నర్లతో బౌలింగ్ చేయించడం వల్ల వికెట్లు దక్కాయి. టాస్ సమయంలోనే మా కుర్రాళ్లకు స్పష్టంగా చెప్పా. ఎలాంటి పరిస్థితుల్లోనూ పట్టుదల వదలొద్దని.. దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించాలని సూచించా. మా ఆటగాళ్లు నా పనిని తేలిక చేశారు. ఆటను ఆస్వాదిస్తూ ఉండటం వల్ల విజయాలు సాధించేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయి. బ్యాటింగ్ చేసేటప్పుడు కొన్నిసార్లు త్వరగా వికెట్లు కోల్పోయినా.. బౌలర్లు ఆదుకోవాల్సి ఉంటుంది. ప్రత్యర్థిని కట్టడి చేయాలి. టీ20ల్లో ఏదైనా సాధ్యమే. 17 ఓవర్లకే 200 స్కోరు చేసిన సందర్భాలూ ఉన్నాయి. అలాగని ప్రతిసారీ రాబట్టడం కష్టమే. అలాంటప్పుడూ నిర్భయంగా ఆడమనే చెబుతా" అని సూర్య వెల్లడించాడు. "బ్యాటింగ్‌ను ఎప్పుడూ ఆస్వాదిస్తా. వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవడానికి ప్రయత్నిస్తున్నా. ఇప్పుడున్న ఫామే అది చెబుతుంది. దూకుడుగా ఆడాలనే భావనతోనే క్రీజ్‌లోకి వస్తా. జట్టు అవసరాలకు తగ్గట్టుగా దూకుడు ప్రదర్శిస్తా. తొలి నాలుగు బంతుల్లోనే బౌండరీ కొట్టాలని చూస్తా. కొన్నిసార్లు వర్కౌట్ అవుతుంది. మరికొన్నిసార్లు కాదు. సిరీస్‌లో మాకు శుభారంభం దక్కింది. దక్షిణాఫ్రికాకు ఎలాంటి పరిస్థితుల్లోనూ అవకాశాలు ఇవ్వకూడదు. అందులో ప్రమాదకరమైన బ్యాటర్లు ఉన్నారు. సొంత మైదానాలు వారికి కలిసొచ్చే అవకాశం ఉంది. మున్ముందూ ఇదే ఆటతీరు ప్రదర్శిస్తాం" అని సంజు వెల్లడించాడు.



# ఎక్స్‌ట్రా బౌన్స్‌తో పరీక్షే..

## అదొక్కటే నా సూచన: ఇయాన్ ఛాపెల్

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోవాలంటే ఆసీస్‌ను 4-0తో ఓడించాల్సిన పరిస్థితి. కానీ, ఫామ్‌ను చూస్తే మాత్రం భారత్‌కు కఠిన సవాల్ తప్పదని అనిపిస్తోంది.

స్వదేశంలో న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌ను కోల్పోయిన భారత్ మరో కీలక పోరుకు సన్నద్ధమవుతోంది. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ బరిలోకి దిగనుంది. హ్యాట్రిక్ కొట్టే అవకాశం టీమ్ఇండియా ముంగిట ఉన్నప్పటికీ.. ప్రస్తుతం జట్టు పరిస్థితిని చూస్తే మాత్రం కష్టమేనన్న అభిప్రాయం క్రికెట్ విశ్లేషకుల్లో ఉంది. మరోవైపు ఆసీస్ మాత్రం స్వదేశంలో తమకు ఎదురులేదని నిరూపించుకోవాలన్న పట్టుదలతో ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి స్టార్లు ఉన్నప్పటికీ.. వారిద్దరూ ఫామ్‌లో లేకపోవడంతో భారత్‌కు కష్టాలు తప్పవని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఇయాన్ ఛాపెల్ వ్యాఖ్యానించాడు. అదనపు బౌన్స్ వచ్చే పిచ్‌లు ఇక్కడ ఉంటాయని.. షాట్లు కొట్టేందుకు ప్రయత్నిస్తే ఔటయ్యే ప్రమాదం ఉందని సూచించాడు.

"గత సిరీస్‌ను గమనిస్తే భారత బ్యాటింగ్ ఆర్డర్‌లో సమస్యలు ఉన్నట్లు అనిపించింది. యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, పంత్ మినహా మిగతా వారు పెద్దగా రాణించలేదు. రోహిత్, విరాట్ పూర్తిగా నిరాశపరిచారు. వారి వయసు గురించి కూడా అభిమానులు మాట్లాడుకొనే పరిస్థితి వస్తుందనుకుంటున్నా. భారత్‌తో టెస్టు సిరీస్ కోసం ఇప్పటికే మంచి పిచ్‌లు సిద్ధం చేశారు. అదనంగా బౌన్స్ వస్తుంది. ఒకవేళ బంతి పైనే ఉన్నప్పుడు షాట్లు కొడదామని భావిస్తే ఔటయ్యే ప్రమాదం లేకపోలేదు. అందుకోసం అత్యంత జాగ్రత్తగా ఆడాల్సిన అవసరం ఉంది. ఇది రెండు జట్లకూ వర్తించే అంశమే" అని ఇయాన్ ఛాపెల్ తెలిపాడు.

**ఆ ఇద్దరూ ఉండుంటే..: మార్క్ టేలర్**

"భారత కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గొప్ప ఫామ్‌లో లేరు. మరోవైపు పుజారా, రహానె వంటి కీలక ప్లేయర్లు జట్టులో లేరు. ఈసారి భారత జట్టు ఎక్కువగా కుర్రాళ్ల పైనే ఆధారపడాల్సి ఉంటుంది. టాప్ ఆర్డర్‌లో రోహిత్-విరాట్ విఫలమైతే.. లోయర్ ఆర్డర్, యువ బ్యాటర్లపై ఎక్కువ ఒత్తిడి పడనుంది. అందుకే, అత్యుత్తమ బ్యాటర్ల నుంచి కొన్ని పరుగులైనా వస్తే.. పరిస్థితి వేరేగా ఉండే అవకాశం ఉంది. కానీ, గత ఏడాదిన్నర నుంచి టెస్టుల్లో ఆ ఇద్దరి నుంచి ఒకటీ, అరా తప్ప భారీ ఇన్నింగ్స్‌లేమీ వచ్చిన దాఖలాలు లేవు" అని ఆసీస్ మాజీ ఆటగాడు మార్క్ టేలర్ వ్యాఖ్యానించాడు

# రింకూకు న్యాయం చేస్తున్నామా?

**దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌ను భారత్ ఘనంగా ఆరంభించింది. శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్‌లో సఫారీలపై అద్భుత విజయాన్ని అందుకుంది. అయితే, ఈ మ్యాచ్‌లో యువ బ్యాటర్ రింకూ సింగ్ ను ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు పంపించడంపై భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆశ్చర్యం వ్యక్తంచేశాడు. అతడి నైపుణ్యాలను టీమ్ఇండియా సరిగ్గా ఉపయోగించుకోవడం లేదని అభిప్రాయపడ్డాడు.**



తన యూట్యూబ్ ఛానల్‌లో దీనిపై భారత జట్టు యాజమాన్యానికి ఆకాశ్ పలు ప్రశ్నలు సంధించాడు. "మనం రింకూకు న్యాయం చేస్తున్నామా? ఈ ప్రశ్న ఎందుకు అడుగుతున్నానంటే.. అతడిని మీరు జట్టులోకి తీసుకున్నారు. బంగ్లాదేశ్‌పైనా ఆడించారు. టాప్ ఆర్డర్‌లో పంపించినా.. పవర్ ప్లేలో బ్యాటింగ్ చేయించినా అతడు పరుగులు నమోదు చేశాడు. ప్రతిసారీ మంచి స్ట్రయిక్ రేట్‌తో అర్ధశతకం సాధిస్తూనే ఉన్నాడు. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకుంటూనే ఉన్నాడు. అలాంటప్పుడు అతడిని నంబరు 4లో ఎందుకు పంపించకూడదు? నిన్నటి మ్యాచ్ లో అతడిని ఆరో స్థానంలో ఎందుకు పంపించాల్సి వచ్చింది? రింకూ కేవలం ఫినిషర్ మాత్రమే కాదు. గేమ్‌ను ఎలా మలుపు తిప్పాలో అతడికి తెలుసు. భారీ హిట్టింగ్‌లూ చేయగలడు" అని ఆకాశ్ చోప్రా వివరించాడు.

# విమర్శలకు బ్యాట్‌తోనే సరైన సమాధానం



మొన్నటి వరకు అవకాశాలు ఇస్తే.. సద్వినియోగం చేసుకోలేకపోతున్నాడంటూ విమర్శలు ఎదుర్కొన్నాడు. అతడిని జట్టులో నుంచి తీసేయాలనే డిమాండ్లూ వచ్చాయి. కానీ, మేనేజ్‌మెంట్ మాత్రం ఆ బ్యాటర్‌పై నమ్మకం ఉంచింది. ఛాన్స్‌లు ఇస్తూనే వెళ్లింది. వాటిని సద్వినియోగం చేసుకున్న అతడు.. విమర్శలకు బ్యాట్‌తోనే సరైన సమాధానం ఇచ్చాడు. అతడే భారత ఆటగాడు సంజు శాంసన్ దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో సెంచరీతో అదరగొట్టాడు. అంతకుముందు బంగ్లాదేశ్‌పైనా శతకం చేసిన అతడు.. వరుసగా రెండు మ్యాచుల్లో ఈ ఫీట్ సాధించిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. అయితే, తన కెరీర్‌లో విఫలమైన సందర్భాలు చాలా ఉన్నాయని.. అలాంటి సమయంలో ఇద్దరు అండగా నిలిచారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నాడు. "నిజాయతీగా చెప్పాలంటే చాలాసార్లు నా కెరీర్‌లో విఫలమయ్యా. సక్సెస్ కంటే ఫెయిల్యూర్లే ఎక్కువ. నాపై సోషల్ మీడియాలోనూ ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడారు. అలాంటి దశలో ఉన్నప్పుడు మనపై మనకు నమ్మకం సన్నగిల్లుతుంది. కానీ, నాకున్న అనుభవం, నా సామర్థ్యంపై ఎప్పుడూ నమ్మకంతోనే ఉన్నా. స్పిన్, పేస్‌ను సమర్థంగా ఎదుర్కోగలను. జట్టు విజయాల్లో భాగస్వామ్యం ఉండాలని బలంగా కోరుకుంటా.

# మారని రాహుల్ ఆట



**టీమ్ఇండియా సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఆట నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ఏ మాత్రం పురోగతి లేకపోగా మరింత అధమ స్థాయికి చేరుతోంది. 200కు పైగా అంతర్జాతీయ మ్యాచ్‌లు, దాదాపు పదేళ్ల అనుభవం ఉన్న రాహుల్ తాజా బ్యాటింగ్ అత్యంత పేలవం.**

టీమ్ఇండియా సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఆట నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ఏ మాత్రం పురోగతి లేకపోగా మరింత అధమ స్థాయికి చేరుతోంది. 200కు పైగా అంతర్జాతీయ మ్యాచ్‌లు, దాదాపు పదేళ్ల అనుభవం ఉన్న రాహుల్ తాజా బ్యాటింగ్ అత్యంత పేలవం. ఆస్ట్రేలియా-ఎతో రెండో అనధికార టెస్టులో భారత్-ఎ తరపున రెండో ఇన్నింగ్స్‌లో రాహుల్ (10) ఔటైన తీరు ఇందుకు నిదర్శనం. ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లోనూ భారత బ్యాటర్లు చేతులెత్తేయడంతో జట్టు ఓటమి ప్రమాదంలో పడింది. 73/5తో రెండో రోజు ఆట ముగించిన జట్టు ప్రస్తుతం 11 పరుగుల ఆధిక్యంలో ఉంది. మెకాండ్రు (2/22), వెబ్‌స్టర్ (2/14) భారత్‌ను దెబ్బకొట్టారు. ధ్రువ్ జురెల్ (19 బ్యాటింగ్), నితీశ్ కుమార్ (9 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.

అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 53/2తో శుక్రవారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా 223 పరుగులకు ఆలౌటైంది. ఆ జట్టుకు 62 పరుగుల ఆధిక్యం దక్కింది. మార్కస్ హ్యారిస్ (74బీ 138 బంతుల్లో 5ఐ4, ఓవర్‌నైట్ స్కోరు 26) అర్ధశతకంతో మెరిశాడు. పేసర్లు ప్రసిద్ధ్ కృష్ణ (4/50), ముకేశ్ కుమార్ (3/41), ఖలీల్ అహ్మద్ (2/56) రాణించారు. కానీ ఓ దశలో 167/8కే ఆసీస్‌ను కట్టడి చేసిన మన బౌలర్లు.. త్వరగా తోక తెంచలేకపోయారు. మెకాండ్రు (26 నాటౌట్), రోచిసియోలి (35) కలిసి జట్టు స్కోరును 220 దాటించారు. గాయంతో నెసర్ బ్యాటింగ్‌కు రాలేదు. రెండో ఇన్నింగ్స్‌లోనూ బ్యాటింగ్‌లో భారత్-ఎ అదే తడబాటు కొనసాగించింది. ముఖ్యంగా బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో ఆడే అవకాశం కోసం చూస్తున్న ఓపెనర్లు అభిమన్యు ఈశ్వరన్ (17), రాహుల్ మళ్లీ విఫలమయ్యారు. గత ఇన్నింగ్స్ కంటే 40 బంతులు ఎక్కువగా ఆడి 6 పరుగులు అధికంగా చేసిన రాహుల్ ఏ దశలోనూ క్రీజులో ఆత్మవిశ్వాసంతో కనిపించలేదు. ఇక అతను ఔటైన తీరు గురించి ఎంత తక్కువ చెప్పుకొంటే అంత మంచిది. ఆఫ్‌స్పిన్నర్ రోచిసియోలి బంతిని ఎలా ఆడాలో అర్థం గాక రాహుల్ వదిలేద్దామని, వికెట్లకు అడ్డంగా జరిగి బ్యాట్ ఎత్తేశాడు. కానీ ఆ బంతి అతని ఎడమ ప్యాడ్‌కు చివరను తగిలి, కాళ్ల మధ్యలో నుంచి వెళ్లి స్టంప్స్‌ను లేపేసింది. సాయి సుదర్శన్ (3), కెప్టెన్ రుతురాజ్ (11), దేవ్‌దత్ పడిక్కల్ (1) కూడా నిలబడలేకపోయారు.


**సంక్షిప్త స్కోర్లు**

భారత్-ఎ తొలి ఇన్నింగ్స్: 161బీ ఆస్ట్రేలియా-ఎ తొలి ఇన్నింగ్స్: 223 (మార్కస్ హ్యారిస్ 74, రోచిసియోలి 35, ప్రసిద్ధ కృష్ణ 4/50, ముకేశ్ కుమార్ 3/41, ఖలీల్ అహ్మద్ 2/56)బీ భారత్-ఎ

రెండో ఇన్నింగ్స్: 73/5 (ధ్రువ్ జురెల్ 19 బ్యాటింగ్, మెకాండ్రు 2/22, వెబర్ 2/14)

# సంజు ఇన్నింగ్స్‌కు హ్యాట్సాఫ్

## నేనేమీ సిగ్గుపడటం లేదు: ఐడెన్ మార్‌క్రమ్



భారత బ్యాటింగ్ ఆర్డర్ చూపించిన తెగువ తాము ప్రదర్శించలేకపోయామని దక్షిణాఫ్రికా కెప్టెన్ మార్‌క్రమ్ వ్యాఖ్యానించాడు. తొలి టీ20లో ఓడిపోవడంపై స్పందించాడు. వరుసగా రెండు టీ20ల్లో సెంచరీ సాధించిన తొలి భారత బ్యాటర్‌గా సంజూశాంసన్ నిలిచాడు. తాజాగా దక్షిణాఫ్రికాపై కేవలం 50 బంతుల్లోనే 107 పరుగులు చేశాడు. భారత్ చేతిలో 61 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో ఫలితం తీవ్ర నిరాశకు గురిచేసిందని.. తమ ప్రణాళికలను సరిగ్గా అమలుచేయలేకపోయినట్లు దక్షిణాఫ్రికా కెప్టెన్ మార్‌క్రమ్ స్పందించాడు. సంజూ శాంసన్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. భారత బ్యాటర్‌ను అభినందించేందుకు తానేమీ మొహమాట పడటం లేదని వ్యాఖ్యానించాడు. "సంజూశాంసన్ ఆట చాలా బాగుంది. మా బౌలర్లను తీవ్ర ఒత్తిడికి గురిచేశాడు. అతడిని అడ్డుకొనే క్రమంలో మా ప్రణాళికలు గతితప్పాయి. వచ్చే మ్యాచుల్లో కొత్త ప్లాన్స్‌తో వస్తాం. ఓవైపు క్రీజ్‌లో పాతుకుపోయి దూకుడుగా ఆడుతుంటే ఆపడం చాలా కష్టం. సంజు ఇన్నింగ్స్‌ను మనమంతా అభినందించాలి. మ్యాచ్‌కు ముందు ప్రణాళికలను ఎలా అమలుచేయాలనే దానిపై తీవ్రంగా చర్చించాం. ఎవరు డెత్ ఓవర్లను వేయాలనేది ఆలోచించుకున్నాం. సంజూశాంసన్ భారీ హిట్టింగ్‌తో మిడిల్ ఓవర్లలో మేం అనుకున్న ఫలితాన్ని అందుకోలేకపోయాం. కానీ, చివరి నాలుగు ఓవర్లలో కోయిట్జీ, యాన్‌సెన్ అద్భుతంగా బౌలింగ్ చేసి భారత్‌ను అడ్డుకోగలిగారు. మేం టాస్ గురించి పెద్దగా ఆలోచించడం లేదు. తొలుత బ్యాటింగ్ కాకుండా బౌలింగ్ తీసుకోవడంపై చాలామంది వ్యాఖ్యలు చేసి ఉండొచ్చు. అయితే, రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ కొత్త బంతితో అదనంగా బౌన్స్ వచ్చింది. బంతి పాతబడితే మాత్రం భారీ షాట్లు కొట్టడం మరింత సులువు. కానీ, లక్ష్య ఛేదనలో మాకు సరైన ఆరంభం దక్కలేదు. అక్కడే మ్యాచ్‌లో వెనకబడిపోయాం. బౌలింగ్ పరంగా ఏ ఇబ్బంది లేదు. బ్యాటింగ్‌లోనే మేం చాలా మెరుగుకావాల్సి ఉంది. తప్పకుండా రెండో మ్యాచ్‌లోను పుంజుకుంటామని భావిస్తున్నా" అని మార్‌క్రమ్ వెల్లడించాడు. ఆదివారం రెండో టీ20 మ్యాచ్ జరగనుంది.